జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 186 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:25 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ..


మిగతా1 2లో..

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి): ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

మిగతా 2లో..



# దేశ 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్

- ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక
- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ
- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు
- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ

ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయన దేశ 17వ ఉ పరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మరోవైపు, బి సుర్దాసన్ రెడ్డి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆయనకు 300 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావల్సిన ఓట్లు 377. పోలైన వాటిలో 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు.

న్యూఢిల్లీ,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో

మిగతా 2లో..

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షల ఫలితాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి ఎదురుదెబ్బ తగిలింది. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్స్ ను, మెయిన్స్ పేపర్ల ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీపీఎస్సీ ఇదివరకే ప్రిలిమ్స్ నిర్వహించాక మెయిన్స్ కు జనరల్ ర్యాంకింగ్స్ విడుదల చేసి మెయిన్స్ పరీక్షలు గత ఏడాది అక్టోబర్ నెలలో నిర్వహించింది.

# మళ్లీ మూల్యాంకనం చేయాల్సిందే

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని

మిగతా 2లో..

## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

- నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి
- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని

మిగతా 12లో..

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సీఎం రేవంత్ వినతి
- హైదరాబాద్- బందరు పోర్టు రహదారికి కొత్త హంగులు
- 12 వరుసల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు
- కేంద్రం ముందు సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్ రెడ్డి సమావేశం





న్యూఢిల్లీ,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న

మిగతా 2లో..

## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల

ఖమ్మం,సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిపిరి తిరుపతి అలియాస్ దేవ్’జీని ఆ పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఎన్నుకున్నట్లు- సమాచారం. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారిక నియామక లేఖ విడుదల చేసినట్లు- ప్రచారం జరిగినా,

మిగతా 2లో..





# హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

తక్షణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి): భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ. 1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు.

మిగతా 12లో..

## భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలని ప్రధాని సూచన



సిడ్నీ,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం

మిగతా 12లో..

# నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

- దేశ అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా
- కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు
- దేశం విడిచేందుకు సిద్ధమైన ప్రధాని ఓలి!
- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం

**మాజీప్రధాని ఇంటికి నిప్పు.. ఆయన భార్య సజీవ దహనం**

ఖాట్మండ్,సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి): నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి.

మిగతా 12లో..



## ఎసిబికి చిక్కిన మహిళా టౌన్ ప్లానింగ్ అధికారి

భారీగా లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక

మిగతా 12లో..

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర

సంగారెడ్డి,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహా ఆన్‌లైన్‌లో

మిగతా 12లో..

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

- ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ
- గవర్నర్ అనుమతికోరే అవకాశం
- ఈ ఫార్ములా.. ఓ లొట్టపీసు కేసు
- మరోమారు నోరు పారేసుకున్న కేటీఆర్




హైదరాబాద్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్

మిగతా 12లో..

# సంపాదకీయం

## స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టించడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుధ్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు.

# దేశ 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్



మొదటిపేజీ తరువాయి..

మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి. భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడి సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.

కాగామంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగాప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ- పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు- వేసే వెసులుబాటు- ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి



మొదటిపేజీ తరువాయి..

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర



ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కీలకాంసాలపై చర్చించారు. రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తైందని తెలిపారు. ఇక పనుల ప్రారంభానికి ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. రావిర్యాల-ఆమన్‌గల్-మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా నిర్మించాలని నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించుకున్నారు. మన్ననూర్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని జాతీయ రహదారిగా మంజూరు చేయాలని విన్నవించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. అంతకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. భారీ వర్షాలతో నష్టపోయిన తెలంగాణను ఆదుకోవాలని కోరారు. నష్టానికి సంబంధించిన నివేదికను ఆమెకు అందజేశారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందజేయాలని రిక్వెస్ట్ చేశారు. ఆ తర్వాత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కూడా సమావేశమయ్యారు. ఈ పర్యటన టైంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ ఉన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

మొదటిపేజీ తరువాయి..

జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.


## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

ఆ లేఖ వెలుగులోకి రాలేదు. అయితే ఈ నియామక విషయం మంగళవారం ప్రచారంలోకి వచ్చింది. మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావోయిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ... సంజీవ్, చేతన్, రామన్న, దేవ్‌జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్‌జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్ యూ అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా,బెయిల్‌పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్‌ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు.

# మళ్లీ మూల్యాంకనం చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపికై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన



అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది.

2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

### అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు

హైదరాబాద్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి): ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవిండ్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

**CHANGE OF NAME**

I, **AYUB KHAN S/O MD MASTAN (old name)** born on 01-02-1975 at Adilabad earlier was Holding Passport **No. Y8191031 Dt: 12-09-2023** hereby Changing my Name and henceforth in future I would be known as **MOHAMMED AYUB S/O MD MASTAN (new name)** H.No. 1-4-370 Masood nagar, Adilabad-504001, Telangana State.

**DECLARANT.**
**MOHAMMED AYUB**
**S/O MD MASTAN**

**Place: Adilabad**
**Date: 10-09-2025**

## ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి

– రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
– పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొనియాడారు .ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి గారు అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపర్డెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## ఉపాధి హామీ పనులకు నిధుల కోత విధించిన బిజెపి ప్రభుత్వం



**జన్నారం, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం వలన వంద రోజుల పని చేసిన కూలీలకు గత నాలుగు నెలలుగా కూలీ డబ్బులు రావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సంఖ్య రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతలు విధించడం వలన వందరోజుల పని చేసిన కూలీలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అమెరికా ట్రంప్ కు భయపడి మోడీ ప్రభుత్వం అమెరిక నుంచి పత్తి, పాలు, చికెన్, సోయాబీన్ పంటల పైన జీరో సుంకాలు వేయడంతో రాబోయే రోజుల్లో పత్తి,పాలు, చికెన్, సోయాబీన్ భారతదేశం మార్కెట్లోకి రాబోతున్నాయి. దీనివలన భారతదేశ రైతాంగం పండిస్తున్న పంటలను కొనేవాళ్లు లేకుండా పోతారు. రైతాంగం తమ పంటలు అమ్ముడుపోక పెట్టుబడులు కుడా రాకపోవడం మూలంగా దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉన్నాదని అన్నారు. ఇదేనా బిజేపీ మోడీ స్వదేశీ విధానం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. రైతాంగం ప్రజలు వ్యవసాయ రంగాన్ని భారత దేశాన్ని కాపాడుకోవడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై పెట్టిన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్,నాయకులు లింగన్న, బుచ్చన్న, దాసండ్లా రాజన్న,అంబటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి



**లోకేశ్వరం సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి) :** గత వారం రోజుల క్రితం అధిక వర్షాలు కురిసి పంటలు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు బుధవారం వస్తున్నట్లు ఆయన ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లే నారాయణ రావు పటేల్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆయా మండలాలలో నష్టపోయిన సోయా పత్తి వరి తదితర పంటలను పరిశీలించేందుకు మంత్రి తో పాటు సీనియర్ నాయకులు సముద్రాల వేణుగోపాల చారి కూడా వస్తున్నట్లు ఆయన తెలిపారు బాసర పుణ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్ నివేదికను అందజేసేందుకు పుణ్యక్షేత్రం సందర్శిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పిఎస్ఏ చైర్మన్ కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు

## సేవకు నిలువెత్తు నిదర్శనం

• సామాజిక కార్యకర్త సేవకుడు చట్ల ఉమేష్
• ప్రజా సేవకుడే నాయకుడు • ప్రజా సమస్యల పట్ల స్పృహ
• బోథ్ యువత



**బోథ్, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని గణేశ్ ల శోభాయాత్ర నిర్వహించే మార్గం అధ్వానంగా గుంతల మయంగా మారి తయారైంది. దీంతో ఈ విషయాన్ని యువత సామాజిక కార్యకర్త సేవకుడు చట్లఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సోమవారం జోరుగా వర్షం కురుస్తున్నా, లెక్క చేయకుండా గుంతలను పూడ్చి మైదానంగా మార్చి



శోభయాత్రకు మార్గాన్ని ఎటువంటి ఇబ్బందులు కలవకూడదని ఉద్దేశంతో సజావుగా సాగేలా సుగమం చేయించాడు. ఈ సందర్భంగా యువత ఉమేష్ సేవ లను కొనియాడుతూ కేవలం రోడ్ల పనికాదు ఊరి పట్ల ఉన్న నిజమైన ప్రేమకు ప్రతీక అని సేవలను కొనియాడారు. ముఖ్యంగా శోభాయాత్ర సమయంలో దగ్గరుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన వంతుగా కృషి చేశారని ప్రశంసించారు. అలాగే ఆయన సేవలు జనం హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా ప్రజల సమస్యల పట్ల స్పృహ ప్రజా సేవకుడే నాయకుడుగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించారని ఈ నెల 15 న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభ

బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించారని బీసీల విజయోత్సవ సభ అని, బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందని ఈనెల 15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ప్రశ్నించారు. మంచిర్యాలలో మంగళవారం అయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి ఇన్ని రోజులు కాలయాపన చేస్తూ కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని కానీ, బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుందని కానీ, కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమన్నారు. బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం కానీ చర్యలు తీసుకుంటూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్,ఎదునూరి రమేష్, మంచర్ల సదానందం, ఆకుతోట పద్మదేవి, బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్ముల సుదర్శన, కొండు రాజు, చెవుల సురేష్, బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్యలు పాల్గొన్నారు.


## శిథిలావస్థకు చేరిన బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం చరవాణిలో నిర్లక్ష్యంగా వార్డెన్ మధుకర్



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బిసి, ఎస్సీ బాలురు సంక్షేమ వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అందులో ఉంటున్న విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని తల్లిదండ్రులు తల్లడిల్లు తున్నారు. దీనిపై బిసి కి సంబంధించిన వార్డెన్ ను చరవాణిలో హాస్టల్ స్థితిగతులను వివరాలకై ఫోన్లు చేస్తే ఆయన ఫోన్లకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం ప్రజాజ్యోతి ఆయన నంబరు కు ఫోన్లు చేసిన ఫలితం లేకుండా పోయింది.హాస్టల్ ని షిఫ్ట్ చేస్తున్నామని వార్డెన్ కొంతమందికి ఊరికే చెబుతూ కాలయాపన చేస్తూ పిల్లలను అందులోనే ఉంచుతూ హాస్టల్ పరిస్థితులను ఉన్నతాధికారులకు చేరవేయడంలో సైతం నిర్లక్ష్యంగా ఉన్నారా అనేది తెలుయాల్సి ఉంది. 1985 లో ప్రారంభించిన భవనం ప్రస్తుతం అది కూలడానికి సిద్ధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అయినా ఈ భవనంలో విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారు.అంటే గమనార్హం. బీసీ హాస్టల్ నిర్వహణకు ప్రత్యేకించి భవనం ఉన్నప్పటికీ అది శిథిలం కావడంతో ఎస్సీ భవనంలో కొనసాగిస్తున్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇది అక్కడి విద్యార్థులను చెప్పకుండా వార్డెన్ భయపెడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి కొన్నేళ్లుగా ఉన్నప్పటికీ కొత్త భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదు.భవనం వర్షాలకు ఊరుస్తుండటంతో స్లాబ్ పై అప్పట్లో బేరింగ్ కోట్ వేశారు. అది కాస్తా కిందికి వంగి లోపలి నుంచిపై పెచ్చులూడుతోందన్నారు.దీనిపై కనీసం మీడియా కు వివరాలు హాస్టల్ భవనం స్థితిగతులను చెప్పడానికి ఆయనకు తీరిక లేకుండా ఉన్నారా అనేది వెలుగులో కి రావాల్సి ఉంది మంగళవారం హాస్టల్ భవనము మీడియా పాత్రికేయులు వెళ్తే తాళం వేసి ఉండే... తినడానికి ఏదైనా పని మీద వెళ్ళాడేమో అని ఆయన ఫోన్ నంబర్ కనుక్కోని ఫోన్లు చేసిన చివరికి ఆ శిథిలావస్థకు చేరిన భవనం, విద్యార్థుల ఉంటున్న వివరాలు ఇచ్చే వారు దిక్కు లేకుండా మారింది.. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్

జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం


**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) :** ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు. చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న; జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చని ఎస్పీ తెలిపారు అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం దీనిలో ఉందని అన్నారు. కోర్టులో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియచేశారు.

## మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (ప్రజాజ్యోతి) :** జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే స్టాళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పలు పథకాల కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీకి సంబంధించి, ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. అదేవిధంగా స్టాల్స్, సీటింగ్, స్టేజ్, పార్కింగ్ వంటి అంశాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు రాజు, సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన భవన ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఖానాపూర్ సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలోని 110 ఎకరాల ప్రభుత్వ స్థలంలో మించి ఉన్న గిరిజన భవనం లోకి చొరబడి గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ బోర్డ్ లను ధ్వంసం చేసి ఫ్యాన్లను ఎత్తుకెళ్లిన నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రాజ్ గోండ్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆత్రం రాజేశ్వర్, ఆత్రం భీమ్రావు, జిల్లా నాయకులు మర్సకోల బీంరావు లు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పోలీసులు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవడంతోపాటు గిరిజన భవనం వద్ద నిరంతరం పర్యవేక్షణ సిబ్బందిని ఉంచాలన్నారు. రాత్రి వేళలో పోలీసుల పెట్రోలింగ్ ఉండేలా దృష్టాదించాలని కోరారు. భవనం పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో మందుబాబులకు అడ్డాగా మారిందని అన్నారు. భవనం పరిసరాల్లో రాత్రి పగలు లేకుండా మద్యం తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన బోర్డులను వెంటనే ఏర్పాటు చేయించి, ఫ్యాన్లను సైతం బిగించాలని కోరారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ భవనాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత గిరిజన నాయకులపై కూడా ఉందని పట్టణవాసులు వ్యాఖ్యానించారు ఈ భవనంలో తరచూ సమావేశాలు సభలు చేసుకుని తమ ఆధీనంలో ఉంచుకోవాలని కోరుతున్నారు.

## ఉద్యమాల ప్రతిధ్వని కాళోజి

– ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు
– ఏరియా జీఎం రాధాకృష్ణ




**మందమర్రి, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రజల ప్రతి ధ్వనిగా కాళోజి నిలిచారని మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలో ప కాళోజి నారాయణరావు జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ముఖ్య అతిథిగా హాజరై, కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కాళోజి తెలంగాణ ప్రజల గొంతుకగా, ఉద్యమాల ప్రతిధ్వనిగా నిలిచారని జి.ఎం పేర్కొన్నారు. ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిది

– ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ
– మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిది అని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగ శర్మ అన్నారు. మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాణ్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనూష, తెలుగు అధ్యాపక బృందం, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పోస్టర్ ప్రదర్శన, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారికి ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. తెలంగాణ భాష గొప్పతనాన్ని, అందులోని మాధుర్యాన్ని తెలియజేస్తూ, తెలంగాణ భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిదన్న సందేశాన్ని ప్రిన్సిపల్ అందించారు.

## నేడు సింగరేణి సేవా భవన్, ఎస్టిటిపిలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు పరీక్ష

– ఎస్టిటిపి డిజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు




**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా సింగరేణి ఎస్టిటిపిలో సింగరేణి సేవా సమితి ద్వారా టైలరింగ్ అలాగే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులలో 2024-2025 సంవత్సరానికి శిక్షణ పొందిన మహిళలకు కోర్సుకు సంబంధించిన పరీక్షను నేడు (10న) సింగరేణి సేవా భవన్, ఎస్టిటిపిలో నిర్వహించడం జరుగుతుందని ఎస్టిటిపి డిజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు మంగళవారం తెలిపారు. ఈ పరీక్షలు ఖాది గ్రామోద్యోగ్ మహా విద్యాలయ వారిచె నిర్వహించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలు సద్వినియోగం చేసుకొని తద్వారా శిక్షణ తర్ఫీదు సర్టిఫికేట్‌ను పొంది స్వయం ఉపాది పొందగలరని వివరించారు.


## నిబంధనలకి విరుదంగా నడుస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

– విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల నాయకులు



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల కోరారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ సిసి రాకేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విజెఎస్, జాతీయ బీసీ విద్యార్థి సంఘాల అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్, పూరెళ్ల నితీష్‌లు మాట్లా డుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా ఫైర్, గ్రౌండు, గ్రిల్స్, వివిధ ఏ ఇతర ఎలాంటి అనుమతులు లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక భవనంలో క్రింద షాపులు పైన స్కూల్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ఇదే స్కూల్‌లో టై, బెల్ట్, బుక్స్, యూనిఫామ్ వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ సూపర్ మార్కెట్ లాగా తయారుచేసి విద్యను వ్యాపారం చేస్తూ అరత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు ఏదైనా జరగరాని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని కావున ప్రభుత్వ నిబంధనలను త్రుంగలో తొక్కిన ఆ స్కూల్‌పై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ కొమరం భీం ఆసిఫాబాద్ సముఖమునకు




**సెప్టెంబర్ 9 రెబ్బెన ప్రజా జ్యోతి :** విషయం రెబ్బెన మండలంలోని రైతులకు యూరియా కొరత ఉన్నందున త్వరీ తగతిన అందించి రైతులను ఆదుకొనుట కొరకుపై విషయంపై తమత విన్నవించునది ఏమనగా రెబ్బెన మండలంలోని అన్ని గ్రామాల రైతులు గత కొన్ని రోజులుగా యూరియా కొరకు రోజు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పడికాపులు కాస్తున్నారు, పి, ఏ, సి, ఎస్, సి, ఈ,వో, మండల వ్యవసాయ అధికారుల అలసత్వం ఇష్ట రీతిన పంపిణీ చేయడం మూలన రైతులకు సరిగా యూరియా పంపిణీ జరగా ఉన్న యూరియాను కూడా సరిగ్గా పంపిణీ చేయకపోవడం వలన నిత్యం రైతుల అవస్థలు పడడమే కాక ప్రభుత్వానికి, మీకు చెడ్డ పేరు వస్తుంది ముఖ్యమైన ఈ దశలో యూరియా వేయనిచో వంట సరిగా పండగ పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉన్నది కావున వెంటనే దీనిపై తగు చర్య తీసుకొని త్వరితగతిన రెబ్బెన మండల రైతులకు సరిగా యూరియా సరిగా పంపిణీ జరిగే విధంగా చర్యలు చేపట్టి రైతులకు తగు న్యాయం చేయగలరని మనవి రెబ్బెన మండలం మాజీ ప్రజా ప్రతినిధులు మరియు రైతులు.

## సమ సమాజ నిర్మాణానికి కాళోజీ వేసిన బాటలో నడుద్దాం

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల సెప్టెంబర్09(ప్రజా జ్యోతి ప్రతినిధి):** కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం,రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ,జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి,తెలుగు భాష,ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని,తన కవితలు,రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు."పుట్టుక నీది,చావు నీది,బతుకంతా దేశానిది"అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి,అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు.ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగా రావు, ఎ.ఓ భూపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా కవి, పద్మవిభూషన్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిపూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలు కొనియాడారు. కాళోజీ తెలుగు, ఉర్దూ హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. కాళోజీ నారాయణ రావు రాసిన నా గొడవ సంకలనంలో సమకాలీన సామాజిక సమస్యలను ఏకరువు పెట్టారు. ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యుడిగా కూడా సేవలందించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, గృహ నిర్మాణం శాఖ పి.డి వైద్యం భాస్కర్, కలెక్టరేట్ ఏ.వో సువర్ణరాజ్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెస్టేజ్‌లో చేరిన వారికి లగ్జరీ లైఫ్ ఉంటుంది

– యువతకు ఒక సువర్ణావకాశం
– వేస్టేజ్‌లో ఆదాయం సంపాదించిన వారికి ఘన సన్మానం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 09:** అలంపూర్ నియోజకవర్గం మనోపాడ్ మండలం కలుకుంట్ల గ్రామంలో ఈ నెల 7న వెస్టేజ్‌లో పని చేయడం ఒక గొప్ప వరమని డైమండ్ డైరెక్టర్ మల్లేష్ తెలిపారు,ఆదివారం కలుకుంట్ల గ్రామంలో రైతు వేదికలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వెస్టేజ్ డైరెక్ట్ సేల్స్ కంపెనీ ద్వారా మంచి ఆదాయం సంపాదించి విజయాలు సాధించిన లీడర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైమండ్ డైరెక్టర్లు మల్లేష్, స్వప్న 7 బ్రాండ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ, వీరిద్దరూ ఒక సాధారణ నిరుపేద కుటుంబం నుండి వచ్చి వెస్టేజ్ ద్వారా లగ్జరీ లైఫ్‌ను లీడ్ చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్న యువతకు వెస్టేజ్ ఒక విశ్వసనీయ ఉపాధి మార్గమని, తెలుగు రాష్ట్రాలలో వేలాది మంది యువకులు వెస్టేజ్ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని, ప్రభుత్వం కొన్ని మోసపూరిత ఎం ఎల్ఎం కంపెనీలను నిషేధించినప్పటికీ, వెస్టేజ్ మాత్రం లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తోందని వివరించారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో కుటుంబాలు వెస్టేజ్ ద్వారా లాభపడినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బషీర్, సాంధ్య, రవి, రాఘవేంద్ర, వెస్టేజి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మరమ్మతులు చేపట్టాలి

– బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
– గోపాల్పేట బిసి బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గోపాల్ పేట, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని వసతి గృహాల్లో ఉంటున్న బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాలపేట మండల కేంద్రంలో ఉన్న బిసి బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను హాస్టల్ వార్డెన్ జీవితను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వసతి గృహంలో వర్షం నీరు చేరి ఇబ్బందులు కలిగాయని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రహరీ గోడ నిర్మాణం, మౌలిక వసతులు కల్పించాలని ఆమె కోరారు. స్పందించిన కలెక్టర్ వసతి గృహంలో శిథిలావస్థలో ఉన్న సమస్యలతోపాటు మౌలిక సదుపాయాలు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజనం విషయంలో నాణ్యత పాటించాలని, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత నిరంతరం పాటించాల్సిందిగా ఆదేశించారు. ఎంపీడీవో భావన, ఎమ్మార్వో పాండు, హాస్టల్ వార్డెన్ జీవిత తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అడవి అజిలాపురం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల నందు మంగళవారం కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. భాషోపాధ్యాయుడు గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు భాషకు సంబంధించిన పఠన, లేఖన, ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన, పదంతాక్షరి, మేధో పరీక్ష మొదలైన పోటీలు నిర్వహించి గెలిచిన నవ్య, అనూష, కావేరి, గౌతమి, అభిరామ్, సింధు, శైలజ, వెంకట్ రాములు మొదలగు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

# ప్రజా సేవకు కాళోజీ జీవితం ఆదర్శనీయం

– కలెక్టర్ బాదావత్ సంతోష్ – కలెక్టరేట్లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కాళోజీ జీవితం ప్రజా సేవకు కాలోజీ జీవితం ఆదర్శనీయమని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు మంగళవారం నాగర్‌కర్నూల్ ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తన ప్రతి అక్షరాన్ని తెలంగాణ ప్రజల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం సంధించిన ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి నేడు జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రజాకవి కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విశేషమని పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జీవితమంతా తెలంగాణ భాషా సాహిత్య సేవ దిశగా సాగిందని తెలిపారు. ఆయుధాలతో కాకుండా అక్షరాలతో గెలిచే వీరులు ఉన్నారని, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అనే నినాదంతో ఆయన దేశ ప్రజలకు ప్రేరణనిచ్చారని అన్నారు. నేటి తరం యువత కాళోజీని ఆదర్శంగా తీసుకొని సమాజ హితానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన కలం గళం విప్పితే నిజాం నిరంకుశత్వం గడగడలాడిందని, ఆయన అక్షరం గర్జన చేస్తే రజాకార్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయని గుర్తుచేశారు. సామాన్యుడి భాషలో, యాసలో కవిత్వం రాసి తెలంగాణ ప్రజల కష్టాలను, కన్నీళ్లను, పోరాటాలను, ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పిన కాళోజీ సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి యాదగిరి, , కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బీసీ సంక్షేమ సహాయ అధికారి శ్రీరాములు, స్పోర్ట్స్ అధికారి సీతారాం నాయక్, బీసీ యువసేన జిల్లా అధ్యక్షుడు నీష లక్ష్మయ్య, బీసీ పొలిటికల్ జేఏసీ అరవిందాచారి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వసతిగృహాల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

– రైతులకు ప్రస్తుత అవసరాల మేరకు ఇవ్వండి
– ఇతర జిల్లాల రైతులు సైతం యూరియా కోసం వస్తున్నారు
– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**గోపాల్ పేట, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, రైతులు అపోహలు పడొద్దని, పంటకు రెండవసారి వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవాలి అనుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. మంగళవారం గోపాల్పేట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతో పాటు శ్రీ సాయి ఫెర్టిలైజర్స్ సీడ్స్ గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారం, వాస్తవిక యూరియా నిల్వలను పరిశీలించారు. పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు సకాలంలో యూరియా కొరకు డి.డి.లు కట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడే రైతులతో మాట్లాడారు. అందుబాటులో ఉన్న యూరియా రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలని వ్యవసాయ, సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారని మళ్ళీ యూరియా దొరుకుతుందో లేదో అనే భయాందోళనలు పడొద్దని రైతులకు సూచించారు. కొంతమంది రైతులు ప్రస్తుత అవసరానికి మించి కొనడం వల్ల ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. రెండో దఫా వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవడం సరి కాదన్నారు. యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియ కాబట్టి రైతులు అనవసరంగా ఆందోళన పడి ఉదయాన్నే లైన్లో వేచి ఉండాల్సిన పని లేదన్నారు. జిల్లాలో గత సంవత్సరం ఇంతకన్నా తక్కువ యూరియా ఉండిందని కానీ ఎక్కడ



సమస్య తలెత్తలేదన్నారు. ఇప్పుడు ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకెళ్లాలని తర్వాత మళ్ళీ తీసుకోవచ్చని రైతులకు భరోసా కల్పించారు. ప్రస్తుతం గోపాల్పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో 54 మెట్రిక్ టన్నుల యూరియా ఉందన్నారు. రైతులు ఎక్కువమంది రావడంతో నాలుగు స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, గోపాల్పేట తహసీల్దార్ పాండు, ఎంపీడీవో భావన, ఎంఈఓ కరుణశ్రీ రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- రాజీ మార్గమే.. రాజ మార్గం
- సమయాన్ని డబ్బులను ఆదా చేసుకోవాలి
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు
- ఈ నెల 13వ తేదీన "జాతీయ మెగా లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్-13వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత ప్రజా కవి కాళోజీ నారాయణరావు

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు 111 వ జయంతి వేడుకలను నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే కాళోజీ నారాణరావుకు నిజమైన నివాళులు అని చెప్పారు. నిజాం నవాబు నిరంకుశానికి వ్యతిరేకంగా సామాన్య మానవునికి సైతం అర్థం అయ్యే రీతిలో ఎన్నో కవిత్వాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి అని కొనియాడారు. ఒక్క సిరా చుక్క..వేయి మెదళ్లకు కలయిక అనే స్ఫూర్తితో... తెలంగాణ ప్రజలను జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. కవిగా ఉంటూ ఎన్నో రచనలు రాస్తూ తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని గుర్తుచేసారు. కాళోజీ నారాయణరావు నిరాడంబరుడు అని కొనియాడారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించారు.

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ భాష దినోత్సవం ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు వారు తెలిపారు. ప్రజల పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని నినదించిన ప్రజాకవి ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన కాళోజీ చిరస్మరణీయులు అని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నక్క రాములు, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, శ్రీనివాస చారి, మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్ ప్రసాద్ చెవ్వ శివ యాదవ్, నాని నరేష్, గొర్ల అనిల్, గంధం మహేష్, మురళి, సురేందర్ గౌడ్, ఎండి ఆరిఫ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు పిచికారిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి :** పురుగు మందులు పిచికారిలో తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కవచలను ధరించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సిఈఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు, మంగళవారం రోజున ప్రగతిసింగారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజ్వల్ రైతుత్పత్తిదారుల సంఘం సిఈఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. రైతులందరూ వివిధ పంటల పై అనేక రకమైనటువంటి పురుగుమందుల పిచికారిలో చేయడం వల్ల శరీర అవశేషాలలో విష ప్రభావాలులోనై అనారోగ్యానికి తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరిని దృష్టిలో పెట్టుకొని బిసిఐ హెచ్ఎం ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వ్యవసాయ సాగులో వ్యవసాయ కూలీలకు పిచికారి చేయునప్పుడు ఈ పి.పి.ఈ.కిట్లను వినియోగించుకొని పంటలపై పిచికారి చేయాలని సూచించారు. ఈ పి పి ఈ ల ఉపయోగం గురించి వివరిస్తూ విష ప్రభావాలను శరీరం పైన సూక్ష్మ రంధ్రాల ద్వారా ప్రవేశించకుండా ఈపిపిఈ కిట్లు ఎంతో గాను దోహదపడతాయని అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు తప్పనిసరిగా ఈపిపిఇ లను ధరించి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజ్వల్ రైతు సంఘం ఆధ్వర్యంలో అమలు చేస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ రైతు కూలీలకు ఈ పీపీ ఈ కిట్లు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రజ్వల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో వ్యవసాయ కూలీలు రైతులు బిసిఐ నియమ నిబంధనలకు లోబడి పని పనిచేస్తూ రసాయనక ఎరువులను ప్రత్యమ్నాయ ఎరువులు వర్మి కంపోస్ట్, సిటీ కంపోస్టులను సంఘం నుంచి కూడా అందించడం జరుగుతుందని ఈ ఎరువులను వినియోగించుకొని రైతులందరూ నాణ్యమైన పత్తిని సాధించాలని నేరుగా మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తిని అమ్మకాలు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎం.ఐ.ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ టెక్నికల్ ఆఫీసర్ ఎండి సాదిక్ పాషా పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి, రజిత, గోపాల్, వివిధ గ్రామాల లీడ్ ఫార్మర్స్ మరియు వ్యవసాయ కూలీలు మరియు సిబ్బంది గౌస్, సునీల్ ప్రశాంత్, తిరుపతి, భానుమతి, అనిప తదితరులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు


– తెలంగాణ మాండలికి భాషా దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ లో కాళోజి నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా తెలంగాణ మాండలికి భాషా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దినేష్ చందర్ కాళోజి చిత్రపటానికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తెలంగాణ మాండలిక భాష ఎంతో ప్రాశస్త్యమైనదని నిజాం రాజు పరిపాలన పుణ్యమా అని మన తెలంగాణ భాష ఎంతో నిరాదరణకు గురి అయిందని మన యాస, మన భాషలోనే తెలంగాణ ప్రజల జీవితం ఉందని మనం పడ్డ గోసను కాళోజీ తన గోసగా "నా గొడవ" అనే పుస్తకంలో రాసాడని, ముఖ్యంగా విద్యార్థులు మన మాతృభాషను కన్న తల్లిని ఎప్పటికీ మరువకూడదని, మన తెలుగు భాషను గౌరవిస్తూనే పర భాషలపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తిరుమలేష్, సారంగపాణి, భవాని, స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇష్టారీతిన బీటీ రోడ్డు పనులు

– ఎమ్మెల్యే అండతో కాంట్రాక్టర్‌ను బెదిరిస్తున్న వైనం



**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి :** మండలంలోని మైలారం గ్రామం పెద్ద చెరువు కట్ట హుస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అడ్డుకుని, ఎమ్మెల్యే అండదండలతో పనులను తనకు ఇష్టం వచ్చిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీటీ రోడ్డు పనులకు గాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో 2023లో రూ.కోటి 60లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరైన ప్పటికీ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుత్తేదారును బెదిరించడం వల్లే ఆయన పనులు ఆపివేశాడని చెప్పారు. అంతేగాక బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన విధంగా కాకుండా బుచ్చిరెడ్డి తన స్వలాభం కోసం తన భూమి దగ్గరికి వచ్చే రోడ్డును చెరువులోకి వంకరగా పోయించాడని తెలిపారు. దాదాపు 200 మీటర్ల పొడవున చెరువు లోపల13 ఫీట్లు వెడల్పుతో రోడ్డు పోయించాడన్నారు. దళితులకు సంబంధించిన గోరీలను కూల్చి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడు అన్నారు. రైతులు యథావిధిగా వెళ్లే బాటలో నుంచి కూడా వారిని వెళ్లనివ్వడం లేదని అన్నారు. నక్ష ప్రకారమే పెద్ద చెరువు కట్ట పనులు చేపట్టాలని, పనులు ఇష్టారీతిగా చేపట్టడం వల్ల మైలారం గ్రామంలోని దళిత కాలనీ ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవులపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** భారతదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో డ్రగ్స్ రోజురోజుకు విచ్చలవిడిగా అమ్ముతూ, అక్రమ రవాణా చేస్తూ దొరికిపోవడం జరుగుతుంది. గంజాయి డ్రగ్స్ వాడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది చిన్నపిల్లల నుండి డిగ్రీ పీజీ చేసే విద్యార్థులే కాకుండా ప్రజలు సామాన్య మానవులు కూడా కూలి పని చేసుకునే ప్రజలు గంజాయి డ్రగ్స్ వీటికి మద్యానికన్నా కొంత డబ్బు తక్కువ ఉండడంవల్ల డ్రగ్స్ గంజాయి వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు సిగరెట్లలో వాడుకోవడం జరుగుతుంది. గంజాయి పట్టణాల నుండి పల్లెలకు %ఖీబిజీబిదితి% ప్రాకి ఇక్కడ ఉన్న పిల్లలు విద్యార్థులు, విద్యార్థినీలు యువకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, సినీతారలు, ఉన్నత విద్యలు అభ్యసించిన వారు సైతం, చదివే విద్యార్థులు వీటికి బానిసై వారి యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ అమ్మేవారు, తయారు చేసేవారు డ్రగ్స్ మాఫియా కోట్ల రూపాలు సంపాదించుకుంటే గంజాయి తాగిన మన పిల్లలు జైళ్లపాలై శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురై బైకుల పైన గంజాయి తాగిన వ్యక్తులు బైక్ల పైన కార్ల పైన ఆ మత్తులో డ్రైవింగ్ చేస్తూ అనేకమంది చనిపోవడం జరుగుతుంది అంతేకాకుండా గొడవలు, హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు చేస్తున్నారు ప్రభుత్వాలు డ్రగ్స్‌ను కట్టడి చేయడంలో ఎందుకు ఇంత విఫల, డ్రగ్స్ వల్ల మతిస్థిమితం కోల్పోయి చనిపోతున్న పిల్లల తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోతున్న ప్రభుత్వాలు పాఠశాలల నుండి ప్రభుత్వ కాలేజీలు ప్రైవేట్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు మెడికల్ కాలేజీలలో కాలేజీ యజమాన్యాలపై అవగాహన సదస్సు కల్పించి గంజాయి వంటి మత్తు పదార్థాలు కళాశాలలోకి రాకుండా ఉండాలని ప్రభుత్వం అవగాహన కల్పించాలని,ఒకవేళ కనుక గంజాయి డ్రగ్స్ కు బానిసైన విద్యార్థులు మీ కళాశాలలో ఉంటే మీ కళాశాలకు పర్మిషన్ రద్దు చేస్తామని కళాశాలలకు నోటీసులు ఇవ్వాలి రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో పండుగలకు పెళ్లిళ్లకు ఫంక్షలకు ఏది జరిగినా విద్యార్థులు ఒక ముఠాగా తయారై డ్రగ్స్ ను సేవిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల్లో పట్టణాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియజేయాలి కళాశాలలో కూడా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మీ యొక్క చదువుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీరు ఉన్నత చదువులు చదవాలని ఆశతో ఉన్నత స్థాయిలో మా కొడుకు మా కూతురు ఉండాలని రాత్రింబవాళ్లు కష్టపడుతూ మీ చదువులకు డబ్బులు పంపిస్తున్నారు కావున దయచేసి తయారు చేసేవాడు అమ్మేవాడు కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నాడు మనం మాత్రం మన పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూసుకునే బాధ్యత మన పైన ఉంది ఉదయం కళాశాలలకు పోయి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత అతని యొక్క ఆవ భావాలు ఎలా ఉన్నాయి మంచి చెడులు తెలుసుకునే బాధ్యత మన పైన ఉంది కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య క్షేమాలు బాగుండాలంటే డ్రగ్స్ గంజాయి కల్తీ ప్లాస్టిక్ నిషేధించే విధంగా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చెయ్యాలని డిమాండ్





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా రైతంగానికి ఇవ్వడం లేదని బదనం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని సిఫారస్ చేస్తే కేంద్ర ప్రభుత్వం 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇవ్వడం జరిగింది. లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను ఇస్తే కూడా కేంద్ర ప్రభుత్వాన్ని బదునాం చేస్తున్నటువంటి కాం గ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి లేదు. భీమదేవరపల్లి మండలంలో 10 ఎకరాల ఆసాములు యూరియా కోసం ఎక్కడ చెప్పులతో బుక్కులతో లైన్ కట్టిన ఆసాములు భీమదేవర పల్లి మండల ప్రజలకు తెలియ జేయాలని కోరుతున్నాం. యూరి యా బస్తాలు మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లలో మరిగిపోతున్నాయి. ఇలా అబద్ధాలు ఆడుతూ పబ్బం గడపడం మానుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్,చిదురాల రమేష్. ఊసకోయిల కిషన్, గుండెల్లి సదానందం,బొజ్జపురి పృథ్వీరాజ్, కంకల సదానందం, నిశాంత్, ముద్దసాని వీరన్న, దొంగల రాణా ప్రతాప్, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, బైకన్ అఖిల్, అలుగు భాస్కర్, చొప్పరి నవీన్, బోడ రమేష్, ఉదయ్, గుంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి






**నల్లబెల్లి/సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను అధికారులను తక్షణమే శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చుకొని అక్రమ పనుల కోసం అధికారులను వేధిస్తున్నారని గిరిజన మహిళ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటివరకు స్పందించని ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నత అధికారులు జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యకు గల కారణాలను తన సూసైడ్ నోట్ లో స్పష్టంగా తెలియజేసినప్పటికీ నిందితుల పైన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.నిందితులుగా ఉన్న అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను కాపాడుతున్న అధికారులకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలి. జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన తనకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రమాదం ఉంది అని నన్ను లైంగికంగా వేధిస్తున్నారని ఎమ్మార్వో కి పలుమార్లు చెప్పిన నిర్లక్ష్యం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీ పడాలని చెప్పడం, ఆమెను మానసికంగా కృంగాదీసిందన్నారు. తోటి ఉద్యోగినికి ప్రమాదం ఉందని తెలిసి నిర్లక్ష్యం వహించిన ఎమ్మార్వో పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తహసిల్దార్ కార్యాలయంలో డ్యూటీలో ఉండగానే ఆత్మహత్యాయత్నం చేసుకున్నా తోటి ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్, మట్టి మాఫియా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ నాయకుల అరాచకాలను ప్రశ్నించిన వారిపైన అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే మట్టి దందా చేయాలని రెవిన్యూ ధికారులు పోలీసులు అనుమతులు ఇస్తున్నారన్నారు. కల్పన కేసును సుమోటోగా స్వీకరించి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆమెకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన నినాదాలతో తహసిల్దార్ కార్యాలయ ప్రాంతం మారుమోగింది వెంటనే అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్సై వి. గోవర్ధన్ నిరసన కార్యక్రమాన్ని విరమించాలని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ రాజారాం, అమరేందర్.మాజీ ఎంపీటీసీ లక్ష్మి. క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మామిండ్ల మోహన్ రెడ్డి, లావుడియా తిరుపతి, జాటోత్ తిరుపతి, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ జయంతి ఉత్సవాలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 111వ జయంతిని ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది ఆయన జయంతిని "తెలంగాణ భాషా దినోత్సవం"గా నిర్వహిస్తోంది. ఆత్మకూరు మండలం పెద్దాపూర్ మహాత్మా జ్యోతి భా పూలె పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ.. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక ఉద్యమ కారుడని, ఆయన రచనలు తెలంగాణ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కాళోజీ స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమని వారు అన్నారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని తన కలంతో తెలంగాణ రాష్ట్ర భాషకు ఒక ప్రాముఖ్యతను సంపాదించి పెట్టాడు అని ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. తెలుగు ఉపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ.. కాళోజీ ఒక గొప్ప ప్రజా కవి, పద్మ విభూషణ్ గ్రహీత, తెలంగాణ వైతాళికుడు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది, అన్యభాష నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అంటూ తన కలానికి పదును పెట్టి తెలుగు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. తను నిజాములకు వ్యతిరేకంగా ఎన్నో రచనలు చేశారు. తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం దారబోసాడు అని పలు విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్య మే సమాజ మార్పుకు నాంది





**ఆత్మకూరు, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** మహిళా చైతన్యమే సమాజ మార్పుకు నాంది అని సర్వో దయ సంస్థ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్ తెలిపారు. మంగళవారం ఉదయం గూడెప్పాడ్ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు మహిళా రక్షణ చట్టాలు మరియు సహాయ వ్యవస్థలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ముప్పై సంవత్సరాల నుండి సర్వోదయ సంస్థ మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని మహిళలు హక్కులు అవకాశలను వినియోగించుకొని అభివృద్ధిని సాదించాలన్నారు. సీసీ అరుణ మాట్లాడుతూ.. అన్ని రంగాలలో మహిళలే ముందున్నామని, కుటుంబ నిర్వహణ పిల్లల పెంపకంమే కాక ఆర్థి కంగా ఎదగాలని సూచించారు. ఆడపిల్లలు విద్య, ఉద్యోగం ద్వారా వారి భవిష్యత్‌కు మార్గం చూపాలని అన్నారు. సఖి కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఒకే సెంటర్‌లో బాధిత మహిళలకు సమస్యల నుండి ఉపశమనం దొరుకు తుందన్నారు. సమస్యలు ఉన్న మహిళలు 181కు కాల్ చేయాలని చూసించారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ భారతి, ఏయన్ఎం ఉమా, సిఏలు సాగర్, వనజ, ఏడబ్ల్యూటీ సునీత, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్పోతో ఫోటో గ్రాఫర్లకు నైపుణ్యతలు పెరుగుతాయి

– ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి సెప్టెంబరు 09 ప్రజాజ్యోతి :** ఫోటో ఎక్స్పోతో ఫోటోగ్రాఫర్లకు నైపుణ్యత పెరుగుతాయని హైదరాబాదు లో 19,20,21న నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో లతో ఫోటో గ్రాఫర్లకు నైపుణ్యాలు పెరుగుతాయని, కాలానికి అనుగుణంగా మారుతున్న నైపుణ్యాలను అందిపుచ్చు కొని ఫోటోగ్రాఫర్ గా రాణించా లని తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, నైపుణ్యాలు కలిగిన ఫోటోగ్రాఫర్లకు ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో పాల్గొని నూతనంగా వస్తున్న ఆవిష్కరణలు తెలుసు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపా ధ్యక్షులు గుడికందుల నరేష్, గౌరవ అధ్యక్షులు ఎడవెల్లి వెంకన్న, ఫోటోగ్రాఫర్లు బొమ్మ గాని ప్రదీప్, వర్ధమాన్ శ్రీనివాస్, రమణ, మామిండ్ల శివ ప్రసాద్, సురేష్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోని నీరు నిల్వకు మత్తడి పునరుద్ధరణతో గ్రామ రైతుల సంతోషాలు



**పాలకుర్తి సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి :** మండలంలోని జె. తొర్రురు గ్రామంలో నాలుగేళ్లుగా చెరువులో నీరు నిల్వ లేక రైతులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం తో చెరువు మత్తడి బలహీనపడటంతో నీరు ఆగకపోవడం, చెరువు ఉపయోగం లేదని గ్రామ రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి ఇర్రిగేషన్ శాఖ ఓ,ఎం నిధులతో రూ.17 లక్షలతో మత్తడి మరమ్మతు పనులు పూర్తి చేయడం జరిగిందని,4%ఉ% కెనాల్ నుండి నల్లకుంట మీదుగా వచ్చిన వరద నీరు జె.తొర్రురు చెరువులోకి చేరి నీరు నిల్వ కావడంతో. చెరువు మత్తడి పూడికతో నిండినవి ప్రజలు రైతుల ఆనందలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మంగళవారం ఆహ్వానించారు. చెరువును మత్తడి మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులు బలపడితేనే గ్రామాల వ్యవసా యం.పశుపోషణలు చక్కగా సాగుతాయని. చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని. ప్రజలు సైతం సంరక్షణ లో భాగస్వామ్యం కావాలిని తెలిపారు.ఎమ్మెల్యే తో మార్కెట్ చైర్మన్ లవుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమా రస్వామి, సీనియర్ నాయ కులు ఎర్రబెల్లి రాఘవరావు, రవీందర్ రావు, శ్రీనివాస్, కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న, యకాంతరావు, భాస్కర్, మాదర్, అనుముల మల్లారెడ్డి, పసుల్లాది యాక సోమయ్య, ఐలయ్య, మండల నాయ కులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# వర్షపాక కుమారును ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక రవికుమార్ అనారోగ్యం దృష్ట్యా బాధపడుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వశపాక రవికుమార్‌ను హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేశారు. అంతేకాక వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుండాల సాదిక పుట్టినరోజు సందర్భంగా 50 కేజీల బియ్యం పంపిణీ

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి )




బిజెపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండాల నరేష్ పవిత్రల కూతురు గుండాల సాదిక నాలుగో జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలో గల ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు మరియు 50 కేజీల బియ్యం తన మిత్రులతో కలిసి వారి తల్లిదండ్రులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రవణ్ కుమార్, దూదిగామ నాగరాజు, జిట్టా శేఖర్, మేడ బోయిన సైదులు, కారంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి పి ఆర్ ను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో మంగళవారం పి పి ఆర్ (పుర్రు )వ్యాక్సిన్ వేయడం జరిగింది. అనంతరం నార్కట్ పల్లి పశువైద్యశాల డాక్టర్ రవి నాయక్



మాట్లాడుతూ.. 600 గోర్లు, 145 మేకలకు పిపిఆర్ ఇంజక్షన్ వేయడం జరిగిందని. ప్రతి రైతు గొర్ర సంఘం నాయకులు, చైర్మన్లు, సభ్యులు, రైతులు సద్వినియోగంచేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పశువుల దావఖాన సిబ్బంది ఎల్ ఎస్ ఏ రియాజ్. ఓఎస్ రియాజ్, గోపాలమిత్ర చిరుమర్తి వెంకన్న, సెలకంటి భాస్కర్, తదితరులు

# గ్రంథాలయ చైర్మన్ హాఫీజ ఖాన్ ను సన్మానించిన సమద్

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి) :
నల్లగొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్ ను నార్కట్ పల్లి మజీద్ కమిటీ సభ్యుడు షేక్ సమద్ ఆధ్వర్యంలో మంగళవారం వారినిశాలువాతో ఘనంగా సన్మానించినారు.



చైర్మన్ నల్గొండకు బయలుదేరే మార్గ మధ్యలో నార్కట్ పల్లి మసీదులో నమాజ్ పూర్తి చేసుకొని అనంతరం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఇమామ్ మతిన్, కరీం ఖాన్, రహీం అలీ, యాసిన్ ఖాన్,ఖలీమ్, పాల్గొన్నారు..

# గుండాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు, పాఠశాలకు కంప్యూటర్ పంపిణీ*

గుండాల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిహెచ్ఎం అధ్యక్షతన కార్యక్రమంలో రొటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ మెంబర్షిప్ ఎక్సటెన్షన్ తెలంగాణ, కెపాల్ బోన్ సెట్టింగ్స్ సెంటర్ ఔషాపూర్ అధినేత డాక్టర్ ఎంపల్లి బుచ్చిరెడ్డి




సౌజన్యంతో సైకిళ్లు పాఠశాలకి కంప్యూటర్ పంపిణీ చేశారు. అడ్వకేట్ ఎండి రహీం మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 500 మార్కుల పైన వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తానని అన్నారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ షూస్ అందిస్తానని అన్నారు అనంతరం డాక్టర్ సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి జిల్లా కొండల్ రెడ్డి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ మరియు ఉపాధ్యాయ బృందం సి ఆర్ పి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని దశ నుండె ఉద్యమాల బాట

- ఓ పక్క కుటుంబ బాధ్యతలు మరోపక్క విద్యభ్యాసం
- భర్త సహకారంతో రాజకీయాలవైపు అడుగులు
- అధికార పార్టీ అభ్యర్థిపై ఎంపిటీసీగా విజయం
- నిత్యం ప్రజాసమస్యల పరిస్కారం కోసం ప్రయత్నం
- చింతపల్లి మండలంలోని బీజేపీ మహిళ నాయకురాలు

చింతపల్లి సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):

వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఎంతోమంది మహిళా మణులు ఉన్నారు. భారత రాజ్యంగ నిర్మాణంలో పాల్గొన్న మహిళలు,క్రిడా, విద్య, రాజకీయ నాయకులుగా ఎదిగిన వారు ఎంతోమంది ఉన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మహిళలు విద్యానభ్యసిస్తూ, ఉద్యోగలు చేస్తూ స్థిరపడ్డారు. నేటి సమాజంలో సతీమనుల ఇష్టాకష్టాలు తెలుసుకుంటూ వారికి అండగా నిలిచి ప్రోత్సహించే పతులు చాలానే ఉన్నారు. ఇలాంటి మహిళనే చింతపల్లిలోని రాజకీయంగా ఎదుగుదలకు అడుగులు వేస్తు ముందుకు సాగుతుంది. ఇక వివరాల్లోకి వెళ్తే మునుగోడు మండలం పులిపల గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి అనిత తన బాల్య జీవితం నుండే కష్టపడే మనస్తత్వం..... మండలంలోనే ప్రాథమిక విద్యను అభ్యసిస్తూ తల్లితండ్రులకు ఆసరగా ఉంటు చదువు ఎళ్ళదీసింది. ఇలా పులిపల గ్రామంలోనే తన బాల్యజీవితం గడిపింది. ప్రాథమిక విద్య పూర్తి అయినంక అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో స్టూడెంట్ యూనియన్ అయినా ఏబీవీపీకి ఆకర్షతు రాలైంది. దీంతో ఏబీవీపీ స్టూడెట్ యూనియన్ లో వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటు విద్యార్థిని దశనుండే ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిస్కారం కోసం పోరాడేది. ఏబీవీపీలో వివిధ క్యాడర్ లో పని చేస్తూ బీజేపీ నాయకుల సహకారంతో ఇప్పుడు బీజేపీ రాష్ట్ర నాయకురాలిగా ఎదిగింది. డిగ్రీ పూర్తి చేసిన అనంతరం చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి శ్రీశైలం ను వివాహం చేసుకుంది. శ్రీశైలం పోలీసు డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తూ తన సతీమణి అనితకి సపోర్ట్ గా నిలవడంతో రాజకీయ ప్రవేశం చేసింది. ఓ పక్క చదువుతూనే మరోపక్క గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకునేది.అనిత ఉన్నత చదువులు ఎంఏ.బిఈడి చదివి కూడ భర్త సహకారంతో బీజేపీ పార్టీలో మంచి నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుంది.బీజేపీ పార్టీలో తన ప్రస్తావనం మొదలవడంతో పార్టీ ఆదేశాల మెరకలు గ్రామ శాఖ నాయకురాలి నుండి రాష్ట్ర స్థాయి నాయకురాలిగా అంచలంచలుగా ఎదుగుతూ ముందుకు సాగింది. ఇలా బీజేపీ పార్టీలో వివిధ పదవి బాధ్యతలు చేపడుతూ తన సొంత ఖర్చులతో గ్రామంలో కొన్ని సమస్యలు పరిస్కారం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక మొదటిసారిగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.అప్పుడు ఏ ఇతర పార్టీలు టిఆర్ఎస్ పార్టీని డీకొనే పరిస్థితి లేదు.. కానీ గ్రామాలల్లో మాత్రం అక్కడక్కడ టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఆందోళనగా ఉండేది...... రెండోసారి 2019 లో కూడ టిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వచ్చింది. అయితే ప్రభుత్వం ఏది ఉన్న ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగుతుంది.పార్టీ సపోర్ట్ తో పాటు అనిత భర్త శ్రీశైలం సహాయ, సహకారం ఉండటంతో ఎలాంటి సమస్యలు ఎదురైనా లక్ష్యంవైపు అడుగులు వేస్తుంది. అప్పటికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరేస్తామనే ధీమాతో ఉంది......గత స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో ప్రధాన పార్టీలు సైతం గట్టి పోటీని ఇవ్వలేక పోయాయి.కానీ స్థానిక ఎన్నికల్లో లోకల్ లీడర్స్ వ్యక్తిగతాన్ని బట్టి గెలుపు ఓటములు ఖరారు అవుతాయి.కుర్మపల్లి గ్రామంలో ఆదే జరిగింది.అయితే 2019 సంవత్సరం స్థానిక





ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపునుండి మొదటి సారిగా ఎగిరిశెట్టి అనిత ఎంపిటీసీగా నామినేషన్ వేసింది.ఇక్కడ ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి వ్యక్తి కావడంతో గట్టి పోటే ఎదురైంది.నామినేషన్ వేసిన నాటినుండి ఎన్నికలు జరిగేవరకు బీజేపీ ముఖ్య నాయకులతో పాటు సాయిరెడ్డి గూడెం,కుర్మపల్లి గ్రామస్తుల సపోర్ట్ దండిగా ఉండటంతో ఎంపిటీసీగా అనిత విజయం సాధించింది.ఎంపిటీసీ గా గెలుపొంది నాటినుండి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం,, గ్రామంలో ఉన్న సమస్యలు పరిస్కారం చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ఉండేది.కరోనా సమయంలో ప్రజలకు ఎనలేని సేవ చేస్తూ మండలంలోని పోలీస్ సిబ్బందికి,జర్నలిస్ట్ లకు తగిన సహాయ సహకారాలు అందచేస్తూ ప్రజలా మన్ననాలు పొందింది.నాటి ఆధాకర పార్టీ చేస్తున్నా అరాచకాలకు సృష్టిస్తూ గ్రామ సమీపంలో ఉన్న ఇసుక అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అడ్డుకోవడం జరిగింది.ఇలా గ్రామంలో అనేక సమస్యలపై పోరాడుతు గ్రామ అభివృద్ధికి ఈ మహిళా నాయకురాలు తొడపడింది.ఇది ఇలా ఉంటే జిల్లా ఎంపిటీసీల ఫోరం కార్యదర్శిగా ఎన్నుకోవడంతో ఎంపిటీసీల సమస్యలపై గత ప్రభుత్వంతో పోరాటం చేసి సమస్యలు పరిస్కారం అయ్యో దిశగా అడుగులు వేసింది.ఇలా బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో పాల్గొని నేడు రాష్ట్రస్తాయి నాయకురాలిగా ఎగిరిశెట్టి అని ఎదగడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అయితే బీజేపీ పార్టీ నుండి మహిళా నాయకురాలిగా చింతపల్లి మండలంలోని గుర్తింపు పొందిన నాయకురాలిగా ఎదిగింది.దీనికి తోడు పార్టీ అధిష్టానం అదండదండలు మెండుగా ఉండటంతో పార్టీలో బలమైన నాయకురాలిగా అడుగులు వేస్తుంది.అయితే బీజేపీ పార్టీ అధిష్టానం అదేసిస్తే తను మండలంలోని జడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధిస్తా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి,సెప్టెంబర్,09(ప్రజాజ్యోతి):
ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈనెల 7వ తేదీన ఆదివారం నాడు నల్లగొండలోని సన్ లైట్ తైక్వాండో ఆకాడమీ, రవీంద్ర నగర్ నందు నిర్వహించిన నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థల్లోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో బి. లలిత మూడవ తరగతి, దేవ వర్షిణి మూడవ తరగతి, ఎ. కీర్తన కుమారి మూడవ తరగతి, కె..నిఖిల్ నాలుగవ తరగతి, జి. విగ్నేష్ నాలుగో తరగతి, జి. జీవన్ ఆరవ తరగతి, టి. ఆదిత్య ఆరవ తరగతి విద్యార్థులు గోల్డ్ మెడల్ పథకాలను, పి.కీర్తన మూడవ తరగతి, ఇ.దేవానంద్ మూడవ తరగతి, డి. అక్షిత్ ఐదవ తరగతి, జె. మహి సాత్విక్ ఆరవ తరగతి సిల్వర్ పథకాలను, టి.విగ్నేష్ మూడవ తరగతి, పి. హర్షవర్ధన్ ఐదవ తరగతి, వి..లోకేష్ ఆరవ తరగతి, సిహెచ్. నిషాంత్ ఆరవ తరగతి కాంస్య పథకాలను సాధించారు. వీరిని మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి



శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఈనెల 12,13, 14వ తేదీలలో గద్వాల్ పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు గాంధీజీ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మర క్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిళ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# శేషలేటి వాగుపై ఫీడర్ ఛానల్ నిర్మించాలి

నాంపల్లి,సెప్టెంబర్,09(ప్రజాజ్యోతి):
మండలంలోని శేషలేటి వాగు కప్పలమ్మ చెరువు పై పీడర్ ఛానల్ నిర్మించి నాంపల్లి, పెద్దాపురం చెరువులు నింపితే వేయిల ఎకరాలు వ్యవసాయం సాగులోకి వస్తుందని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.ఆయన సిపిఎం బృందంతో మంగళవారం చెరువులను పరిశీలించారు. ప్రతి సంవత్సరం చెరువు నీరు వృధాగా సముద్రం పాలవుతున్నావని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీడర్ ఛానల్ నిర్మిస్తే ఇక్కడ వేల ఎకరాలు సాగులో కొచ్చి వ్యవసాయం పెరుగుతుందని, 20 గ్రామాలకు లబ్ధి చేకూరుస్తుందని గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్లు పోస్తాయన్నారు. 20 సంవత్సరాలు నుండి పీడరీ ఛానల్ నిర్మించి చెరువులు నింపాలని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు తీస్తా ఉంటే కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం




చెక్ డ్యామ్ ని ఆక్రమిస్తూ అడ్డుపడుతున్నారు. రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. వాళ్లపై కఠిన చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని లేని యెడల సిపిఐఎం పార్టీ ఆందోళనకు దిగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాష్పాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య, నరేష్, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా కాలోజీ జయంతి ఉత్సవాలు

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి )
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి కాలోజీ నారాయణ రావు జయంత్ ఉత్సవాల తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా కవి కాలోజి నారాయణరావు తెలుగు భాష సంస్కృతులకు ప్రతీక, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కాలోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సుధాకర్, సూపర్డెంట్



# కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలు రగిలించిన ప్రజాకవి కాళోజీ

బిసి జె ఎ సి కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి ):
తన కవిత్వంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజలు రగిలించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని బిసి జేఏసీ నాయకులు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు లు అన్నారు. కాళోజి జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని



రవీంద్ర భారతి హైస్కూల్లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రత్యేక రాష్ట్ర భావజాల వ్యాప్తి కొరకై పాటుబడిన వ్యక్తి కాళోజి అని అన్నారు. కాళోజి ఆశయ సాధన తో నాయకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందుల మధుసూదన్ రెడ్డి, కరస్పాండెంట్ రమాదేవి, బీసీ సంఘం నాయకుడు కే పి రాజు, ఉపాధ్యాయులు రవి, కోటేశ్వర రావు,ఆసిఫ్, వెంకట్ రెడ్డి,స్వరాజ్యం విజయలక్ష్మి, లలిత, అనిత,జ్యోతి,సరిత, సుమతి,దీపికా తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు మంగళవారం నాడు,,మిర్యాలగూడ పట్టణంలో, చిల్లాపురం రోడ్డులో రవీంద్ర భారతి హైస్కూల్లో కాళోజి నారాయణ రావు జయంతి కార్యక్రమం జరిగింది,, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాం డెంట్ రమాదేవి మరియు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాస రాజు జయరాజుమాట్లాడుతూ, తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ భావజాల వ్యాప్తి కొరకై,పాటు పడిన వ్యక్తి అని తెలియజేశారు, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజల్లో రగిలించిన ప్రజాకవి కాలోజీ నారాయణరావు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కందుల మధుసూదన్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు కెపి రాజు, ఉపాధ్యాయ బృంద ం, రవి కోటేశ్వరరావు, ఆసిఫ్ ,వెంకట్ రెడ్డి స్వరాజ్యం ,విజయ లక్ష్మి, లలిత అనిత ,జ్యోతి ,సరిత ,సుమతి దీపిక పాల్గొన్నారు

# తెలంగాణ మోడల్ స్కూల్ లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు

గుండాల సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాల తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కంబాలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి నారాయణరావు తెలంగాణ భాష సంస్కృతులకు ప్రతీక, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పృథ్వీ జోగు సోమయ్య,బైబిజాన్ తెలుగు భాష ఉపాధ్యాయులు మహేశ్వరీ మహేష్ కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అమీర్‌నగర్ రెండవరోజు జరుగుతున్న క్రీడలు





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి) .**కమ్మర్‌పల్లి మండలంలోని అమీర్‌నగర్ గ్రామంలో మండల స్థాయి అంతర్‌పాఠశాల క్రీడలు రెండవ రోజ కొనసాగుతున్నాయి. ఉదయం నుంచే విద్యార్థులు, క్రీడాకారులు క్రీడాస్థలికి తరలి వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారు. రన్నింగ్,వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, లాంగ్‌జంప్ వంటి విభాగాల్లో పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. క్రీడలలో విజయం సాధించాలని ప్రతి పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు అఖండ ఉత్సాహంతో కసరత్తు చేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు హాజరై ఆటగాళ్లకు ధన్యవాదములు చేశారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. రెండవ రోజు విజయవంతంగా పూర్తి కావడంతో రేపు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాముని తే లిపారు.

# మోర్తాడ్‌లో ఎన్‌హెచ్‌వి ఆర్ శిక్షణ



**మోర్తాడ్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ ఎన్ హెచ్ వి ఆర్ పై శిక్షణ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ డి సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇందులో పరిశుభ్రత గురించి పారిశుధ్యం గురించి యాప్ లో నమోదు చేయాలని తెలిపారు అలాగే రిసోర్స్ పర్సన్ యాప్ పై శిక్షణిస్తూ పరిశుభ్రత పారిశుద్ధ్యం పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటడం కిచెన్ గార్డెన్ నీటి సంరక్షణ హ్యాండ్ వాష్ తదితర అంశాలను పరిశీలించి యాప్ లో ఏ విధంగా నమోదు చేయాలో శిక్షణ ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభాకర్ ఆర్పి వినోద్ పాల్గొన్నారు

# చేపలు పట్టడానికి వెళ్లి చెరువులో పడి ఒకరి మృతి



**సిరికొండ: సెప్టెంబర్, 9( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గోప్య తాండ పరిధిలోని గంట తండాలో విషాదం నెలకొంది. సిరికొండ ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం గోప్యతాండ గ్రామానికి చెందిన భూక్య శంకర్ (59) సోమవారం మధ్యాహ్నం చేపలు పట్టడానికి కొండాపూర్ చెరువుకు వెళ్ళాడు, రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చందర్ కనిపించలేదు. అతని బట్టలు చెరువు గట్టు పైన కనిపించగా మంగళవారం గజ ఈతగాని సహాయంతో చెరువులో వెతకగా చెరువు లోపల చందర్ యొక్క మృతదేహం లభ్యమయింది. మృతుని కుమారుడు సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# చీమన్‌పల్లిలో కాలోజి జయంతి



**సిరికొండ :సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం చీమన్ పల్లిలో రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని నిర్వహించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఠాకూర్ జితేందర్ సింగ్ మాట్లాడుతూ.. నిజాం వ్యతిరేక పోరాటంలో కాళోజి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన కవిత్వం ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. ఆయనకు 1992లో పద్మ విభూషణ్ లభించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం సంబరాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాదే ప్రవీణ్, ముత్యం రెడ్డి, రాజారెడ్డి, నారాయణ, లక్ష్మయ్య, శంకర్, బాద్ శంకర్ బాబు, బక్కన్న, టైలర్ రాములు, గ్రామపంచాయతీ ఆఫీసర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి జయంతి ఉత్సవాలు



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9** బీబీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కవి, ఉద్యమకారుడు కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాళోజీ గొప్పతనం గురించి, తెలంగాణ సాహిత్యానికి కాళోజీ చేసిన కృషి గురించి విద్యార్థులకు తెలియజేశారు. వలస పాలనలో వెనకబాటు పట్టిన తెలంగాణ భాషను, తెలంగాణ అస్తిత్వాన్ని ఉన్నతంగా నిలబెట్టడంలో కాళోజీ పాత్ర మరువలేనిది అని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, భాషను ముందుకు తీసుకువెళ్లడంలో విద్యార్థుల కర్తవ్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, నరేష్, సురేందర్, వెంకటస్వామి, భాస్కర్, రాము, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9** బీబీపేట్ మండల కేంద్రంలో గల మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మరియు మండల రెవెన్యూ కార్యాలయంలో కాళోజి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ కాలేజీ గొప్పతనం గురించి తెలుగు సాహిత్యానికి కాళోజి చేసిన కృషి నీ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట్ మండల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మండలాభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్. ఎంపీఓ ఆబ్బాగౌడ్. మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు పుర ప్రముఖులు కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను పర్యవేక్షించిన నిజామాబాద్ సిపి

– పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి
– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య






**సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించడం జరిగింది.ముందుగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యూనిఫామ్ టర్న్ అవుట్ మరియు కిట్ ఆర్టికల్స్ చెకింగ్ చేశారు.అనంతరం బోధన్ ఏసిపి, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , బోధన్ రూరల్ ఎస్సై , లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది.బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు.ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.ఈ పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశాలు జారిచేసారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24%శ%7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీ పి. శ్రీనివాస్ , బోధన్ రూరల్ సిఐ శ్రీ విజయ్ బాబు , బోధన్ ఎస్హెచ్ఓ వెంకట నారాయణ , బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ , బోధన్ రూరల్ జె. మచ్చేందర్ , ఏడపల్లి ఎస్సై రమ , రెంజల్ ఎస్సై చంద్ర మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పశువులకు వ్యాధి నివారణ టీకాలు



**మోర్తాడ్ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండల కేంద్రంలోని పశువులకు ఉచిత వ్యాధి నివారణ టీకాలను మంగళవారం మండల పశు వైద్యాధికారి గౌతమ్ రాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 450 గొర్రెలకు 140 మేకలకు పారుదు వ్యాధి నివారణ టీకలను వేసినట్టు తెలిపారు పశు యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు సిబ్బంది ప్రభాకర్ జీవాల పెంపకదారులు చిన్న మల్లేష్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులకు సన్మానం



**మోర్తాడ్ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులను పాలెం ఆదర్శ రైతు కుంట శ్రీనివాస్ సన్మానం చేశారు విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉన్నట్లయితే అదే గురుదక్షిణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులువేణుగోపాలరావు ఉపాధ్యాయులు నరసింహ స్వామి చంద్రశేఖర్ రాజేందర్ త్రివేణి మమత సైఫ్ అలీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వీడీసీలను తక్షణమే రద్దు చేయాలి



**మోర్తాడ్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద డిఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని విడీసీలను తక్షణమే రద్దు చేయాలని దళిత సంక్షేమ సంఘ సభ్యులు మంగళవారం నిరసన తెలిపారు అనంతరం ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో గౌడ సంఘమును వీడిసి బహిష్కరించరని తక్షణమే జిల్లా యంత్రాంగం సంధించి విడిసిలపై తక్షణమే చర్య తీసుకోవాలని రాజ్యాంగ విరుద్ధంమని వెంటనే జిల్లా కలెక్టర్ వీడీసీలను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ అధ్యక్షులు ఎంరాజారాం ఉపాధ్యక్షులుఎం గంగాధర్ ఎం రాజేందర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ దళిత సంక్షేమ సంఘం పాల్గొన్నారు.

# పోచారంపై బురదజల్లే వారు ఎంతటివారైనా ఊరుకోం

– భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగులుగొండ



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలములోని భైరాపూర్ గ్రామంలో అసైన్డ్ భూములు కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసిన మాట వాస్తవమేనని, కానీ కేవలం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులే కబ్జా చేశారని ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగులుగొండ విమర్శించారు. భైరాపూర్ గ్రామంలో అయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా భైరాపూర్ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామంలో అసైన్డ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం అభినందనీయం, కానీ ఒక పత్రికలో పోచారం అనుచరులే కబ్జాకు పాల్పడ్డారని వ్రాయడం అవాస్తవమని దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఆ పత్రిక విలేకరి మరోమారు పోచారంపై గానీ, అయన అనుచరులపై గానీ, పిచ్చి పిచ్చిగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోచారం ఎలాంటి వారో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజలకు తెలుసని, అయనను ఏమీ చేయలేక ఇలాంటి దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేయడం సరి కాదన్నారు , దానికి కొంతమంది విలేకరులు జై కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్త వ్రాసిన విలేకరిని తాము నిలదీయగా తనకు భైరాపూర్ గ్రామానికే చెందిన గుమ్మ లక్ష్మన్ చెబితే రాశానని అనడంతో తప్పుడు వార్త రాసిన ఆ విలేకరి విజ్ఞతకే వదిలేశామని అన్నారు. అసైన్డ్ భూముల కబ్జా విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ భైరాపూర్ గ్రామానికి విచ్చేసి అసైన్డ్ భూములపై బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్, టి. నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాంబాబు, జాదవ్ పండరి పటేల్, పందుల లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఘనపురం లక్ష్మణ్, తనబుద్ధి సంజీవ్, డోన్ గాం భూమయ్య, శ్రీరామ్ అనసూయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామమచ్చా సహకరసంఘం అధ్యక్షుడి నుండి జిల్లా అధ్యక్షుడిగా సాయిలు



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)** బాన్సువాడ మండలములోని సోమేశ్వర మచ్చ సహకార సంఘం గ్రామ అధ్యక్షుడుగా కొనసాగుతూ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అనేది ఆయన నైజాం, చిన్న కిరణ కొట్టు నుండి జిల్లా అధ్యక్షుడిగా ఏదిగినందుకు చాల ఆనందంగా ఉందన్నారు నా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడి దొడుకులు ఎదుర్కొని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నందుకు గర్వంగా ఉదన్నారు,గంగపుత్రులకు నా వంతు సహకారం అందించి మీ రుణం తీర్చుకుంటామన్నారు.

# 58వ సారి రక్తదానం చేసిన యువకుడు




**సదాశివనగర్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఆడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో ఓ మహిళకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెలుగింటి వెలుగు రేఖ కాళోజి

– జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు – రాములు నేత

**జహీరాబాద్, సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్)** జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థా పకులు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం ఉన్నదో లేదో చూసి నినాదించాలి అని సమాజానికి తెలిపిన ఆధునిక కవి కళోజి నారాయణ రావు. జహీరాబాద్ పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణరావు జన్మదినం వేడుకలలో పాల్గొన్న జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి.రాములు నేత జన్మదినాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళ్ళోజి నారాయణరావు ఒక గొప్ప ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు అని అన్నారు. వాస్తవానికి వారి కవిత్వాలు ఎందరో ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎందరికో జ్ఞానోదయం అయ్యే విధంగా ఉండేవి అన్నారు. వారి కవిత్వాలు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం చూసుకొని నినాదించండి అదేవిధంగా ఒక సిరా చుక్క లక్ష మెదడులను కదిలిస్తుంది ప్రాంతీయ తరుడు మోసం చేస్తే పొలిమేరల దాకా తరిమి వేద్దాం ప్రాంతీయుడు మోసం చేస్తే ప్రాంతం లోనే పాతివేద్దామని తన చిన్న చిన్న కవిత్వాలు ద్వారా సమాజాన్ని ఎంతో చైతన్యం చేసిన ఘనత కళ్ళోజి కి సొంతం అని కలోజి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ సుభాష్ రావు దేశ్ముఖ్ సుధీర్ బండారి శ్రీకాంత్ రెడ్డి బండి మోహన్ రాకేష్ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి

– ఆర్టీసీ ప్రాంగణంలో ఘటన



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** చోరీకి యత్నించిన మహిళకు దేహశుద్ధి చేసిన ఘటన మంగళవారం నర్సాపూర్ ప్రయాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన కాల్వ గడ్డ యాదమ్మ గండి మైసమ్మలోని వారి బంధువుల ఇంటికి వెళ్లేందుకు నర్సాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సు రాక కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలో గాజులరామారం, మార్కండేయ నగర్'కు చెందిన అల్లి శివలక్ష్మి యాదమ్మ వెంట తీసుకువచ్చిన దుస్తుల బ్యాగును చోరీ చేసేందుకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు సదరు మహిళను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకి అప్పగించారు.

# రాజీమార్గమే రాజమార్గం

– లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

– ఈ నెల13న జాతీయ మెగా లోక్ అదాలత్ – పోలీస్ కమిషనర్ అనురాధ



**సిద్దిపేట, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):–** రాజీమార్గమే రాజమార్గమని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. కేసులంటూ కోర్టుల చుట్టూ తిరిగి డబ్బును, సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఈ నెల 13 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు ,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# నేటి తరానికి ఆదర్శం ప్రజాకవి కాళోజీ

– కలెక్టరేట్ కార్యాలయంలో జయంతి వేడుకలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):–** తెలంగాణా యాసలో రచనలు చేసి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించిన గొప్ప వ్యక్తి ప్రజాకవి కాళోజీ అని జిల్లా కలెక్టర్ అనురాధ కొనియాడారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హైమావతి హాజరై జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అన్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు








**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ శంకరయ్య గారీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వక్తల ఉపన్యాసాలు విద్యార్థుల ఆట పాటల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యావృత్తి ఉన్నతమైనదని వారు కొనియాడారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సన్మానించడం అనేది మన భారతీయ సాంప్రదాయమని అన్నారు. గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 100% ఉత్తీర్ణత రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు. గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక మార్కులతో పాఠశాలను జిల్లా స్థాయిలో వచ్చే విధంగా మరోసారి కృషి చేయాలని అందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సుజాత మాట్లాడుతూ.. బొడ్మట్ పల్లి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ , గ్రామ ప్రజలకు గురువుల పట్ల అభిమానం గౌరవం ఉండడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో గ్రామ ప్రజల సహకారం పాఠశాలపై ఉండాలని వారు కోరారు. ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో మరోసారి 100% రిజల్ట్ తేవడమే కాకుండా జిల్లాస్థాయిలో తేవాలని వారు కోరారు. ఉపాధ్యాయుల కృషికి ప్రతిఫలం దక్కిందని భావించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు శాలువా ,మెమొంటోతో గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాదుర్గం మండల ఎంఈఓ ధనుంజయ గౌడ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, లత , అశోక్, నాగరాణి, దశరథ్, మౌలానా పిఆర్టియు మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు తలారి రాందాస్, గ్రామ పెద్దలు పట్లోళ్ల నర్సప్ప,ముద్దాపురం వీరప్ప, ఘటంగారి ఈశ్వరప్ప, కళాలి నాగరాజుగౌడ్, కోలపల్లి శ్రీనివాస్, కలాలి సంతోష్ గౌడ్, కంకర చెన్నయ్య, కళాలి భూపాల్ గౌడ్, ముద్దాపురం నాగప్ప, దానం పల్లి పోచయ్య, కోలపల్లి అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా

– రెవెన్యూ అధికారులకు క్రమశిక్షణ ఉందా లేదా? – ఓ విలేఖరి ఫోన్ చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**మనోహరాబాద్, సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి)** పట్టపగలే అక్రమంగా మట్టిదంద నిర్వహిస్తున్న నిర్వాహకులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. మనోహరాబాద్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమశిక్షణ లేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగళవారం, ఓ విలేకర్ ఫోన్ చేసి తాసిల్దార్ కు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంపిస్తానని చెప్పి కల్లిబల్లి మాటలు చెప్పి తప్పు దోవ పట్టించారు విలేకరిని. పట్టపగలే కూచారం నుంచి రాంగ్ రూట్లో క్లాసిక్ దాబా వద్ద వరకు అక్రమ మట్టి లారీలు నడుస్తున్న పట్టించుకోని అధికారులకు ముడుపులు ఎన్ని ముట్టాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టపగలే జాతీయ రహదారిపై అక్రమ మట్టి దందా నడుస్తుంటే రెవెన్యూ అధికారులు జీతాల కంటే బత్యాలకు ఎక్కువగా ఆశపడి తన వంతు ఉద్యోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కూచారం నుంచి కళ్ళకల్ పుట్టగొడుగుల కంపెనీ వరకు పట్టపగలే అడ్డగోలు అక్రమ మట్టి దందా నిర్వహిస్తుంటే భూభారతి మేము బిజీగా ఉన్నామని రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. ఇలా రోజురోజుకు పట్టపగలే అధికారులతో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లుగా అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని పంపిస్తానంటూ మాటలతో నమ్మబలికించి మంగళవారం సాయంత్రం వరకు ఏ ఒక్క టిప్పర్ ను కూడా సీట్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది దళారులను మట్టి మాఫియా తో పాటు ఏర్పరచుకొని పట్టపగలే ఈ మట్టిదందకు తెర తీసినట్లు విశ్వసనీయ సమాచారం. తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఇదేమి చోద్యామని పలువురు విమర్శలు వినిపిస్తున్నాయి.

**మైనింగ్ ఆర్ఐ వివరణ :** మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్డగోలు మట్టి దందాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవని మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. త్వరలోనే స్థానిక తహసిల్దార్ కు పోలీస్ శాఖకు అనుమతులు జారీ చేస్తామని మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ, ప్రజా జ్యోతి తో తెలిపారు.



# రాబోయే ఎన్నికల్లో సత్తా చాటండి

– పిసిసి అధ్యక్షుడిని కలిసిన సూర్యవర్మ



**సిద్దిపేట,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):–** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునే విదంగా కృషి చేయాలని పి.సి.సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు జిల్లా ఆర్.టి.ఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యవర్మ తెలిపారు. పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సిద్దిపేట జిల్లా ఆర్టిఏ సభ్యుడు డాక్టర్ సూర్య వర్మ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పార్టీ పరిస్థితిని పి సి సి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారన్నారు. సిద్దిపేట రాజకీయ పరిస్థితుల గురించి ఆరా తీయడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి సిద్దిపేటలో ఎక్కువ పంచాయితీలు కైవసం చేసుకోవాలని పిసిసి అధ్యక్షుడు సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు గరిపల్లి వెంకట్, మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి,డి సి సి ఓ బి సి సెల్ ప్రధాన కార్యదర్శి దిలీప్, నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య లడ్డుకు రికార్డు ధర

– యాభై వేలకు చక్రధర్ యువసేన కైవసం



**నంగునూరు,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):–** మండల కేంద్రంలో శ్రీ రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రుల్లో భాగంగా జరిగిన లడ్డు వేలం పాట పోటాపోటీగా జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా యాభై వేల రూపాయల రికార్డు ధరకు వేలం జరిగింది. యాభై వేల రూపాయలకు చక్రధర్ గౌడ్ యువసేన కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా యువజన ప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఎలాంటి విఘ్నాలు కలగకూడదని గణపయ్య ను వేడుకున్నట్లు వారు తెలిపారు.

# గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

– కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి – సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**గజ్వేల్ సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ సిద్దిపేట జిల్లా ఆసుపత్రి లో కాంట్రాక్ట్ వర్కర్ల నియామకం జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులకు సంబంధించి పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ మోసాలకు పాల్పడుతున్నారని రోజువారీగా పేషంట్ వద్ద డబ్బులు వసూలు చేసి సూపర్వైర్లకు వాటాలు ఇస్తున్నారని సమగ్రంగా దర్యాప్తు జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ఆరు నెలల కాలంలో జరిగిన హాస్పిటల్ కాంటాక్ట్ కార్మికుల నియామకంలో సూపర్వైజర్ ల ద్వారా పదివేల నుండి 50 వేల వరకు వసూలు చేసి అక్రమాలకు కాంట్రాక్టర్ పాల్పడ్డాడరన్నారు. ప్రతినెల గవర్నమెంట్ జీవో ప్రకారం రూ.15,600 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం 11000 మాత్రమే ఇస్తున్నారని ఈఎస్ఐపిఎఫ్ కటింగ్ జరిగినా అమలు చేయడం లేదని కార్మికులకు ఖాతా నంబర్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. వివిధ సెక్షన్ లో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న కార్మికులు సూపర్వైజర్లకు రోజువారీగా వాటాలిస్తున్నారని లేనిచో మర్నాడు ఉదయం కార్మికులను వేధింపులకు పాల్పడుతూ పనులకు రానివ్వకుండా చేస్తున్నారని, మహిళలను వేధింపులు పాల్పడుతూ లోబరుచుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు ఆస్పత్రి సిబ్బంది మధ్య ఒప్పందంతో కార్మికుల నియామకాలు అక్రమాలు జరిగాయన్నారు. పోస్టుమార్టం వద్ద సుమారు 3 నుంచి 5000 వరకు చేస్తున్నారని రోజువారి వసూళ్లలో కూడా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నత వర్గాలు కొద్దిమంది డాక్టర్స్ పాత్ర ఉందని తెలిపారు. ఎమర్జెన్సీ లో కూడా పేషెంట్లను హైదరాబాద్ కి తరలిస్తూ మార్గమధ్యంలో ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లడం జరుగుతుందని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రకాల నైపుణ్య డాక్టర్స్ ఉన్న ఆపరేషన్ చేయడం లేదని, వివిధ కారణాలతో వచ్చిన ప్రజలను సౌకర్యాలు లేవు అంటూ ప్రైవేటు ఆసుపత్రులకు ప్రోత్సహించడం జరుగుతుందని, వివిధ రకాల పరీక్షలకు ప్రైవేట్ పలానా ల్యాబ్ లో చూపించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి, సమయపాలన పాటించని అధికారులపై మోసాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

# సెయింట్ పీటర్స్ స్కూల్‌లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

- గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలలో పాల్గున్న విద్యార్థుల తాతలు నాయనమ్మలు ..
- మనువడిని చూస్తూ మురిసిపోతున్న నాయనమ్మ తాత ..





సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) : బోయి నపల్లి సీతారాం పురంలోని సెయింట్ పీటర్స్ హై స్కూల్‌లో గ్రాండ్? పేరెం ట్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి సెయింట్ పీటర్స్ హై స్కూల్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ.. సమాజంలో విద్యార్థులు ఒత్తిడితో కూడిన విద్యను నేర్చుకుంటు న్నారని.. తద్వారా వారు యాంత్రికంగా తయారవుతారని సెయింట్ పీటర్స్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. తమ పాఠశాలలో పిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందించటమే తమ ధ్యేయమన్నారు. చదువుతో పాటు ఆటపాట ల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు తగ్గుతున్నాయన్నారు. చిన్నచిన్న కుటుంబాల్లో తాతయ్య, అమ్మమ్మలతో పేరెంట్స్?కి దూరంగా జీవిస్తున్నారన్నారు. ఉమ్మడి కుటుంబంలో నానమ్మలు, తాతయ్యల అవస రాన్ని తల్లిదండ్రులు బాల్యంలోనే విద్యార్థులకు తెలియచేయాలని కోరారు. పిల్లలు వారి తాతయ్య, నాన్నమ్మల ప్రేమలో గడపలేకపోవడం వల్ల నైతిక విలువలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అధిగమిం చేందుకే తమ పాఠశాలలో కుటుంబ వ్యవస్థ గురించి తెలియ చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. గ్రాండ్ పేరెంట్స్ తమ మనవళ్ళు, మనమరాళ్ళతో కొద్దిసేపు సరదాగా గడిపారు. పిల్లలు వారందరికీ పాద పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూసి తాతయ్యలు, నాన్నమ్మలు సంతో షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాటశాల సెక్రటరీ అరుణ రెడ్డి, ప్రిన్సి పాల్ సువర్ణ, గ్రాండ్ పేరెంట్స్, వెంకట్ రామ్ రెడ్డి, కరుణ, శ్రీనివాస్ రావు, లక్ష్మి, వసంత, శ్రీనివాస్ రెడ్డి, లతోపాటు పాఠశాల సిబంది పాల్గున్నారు.

# మల్లన్న గుడికి 4 లక్షల విరాళం

- విరాళం అందజేసిన మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు



చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి) : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ తరపున 4 లక్షల 1,111 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని వారు కోరారు. విరాళం అందించిన మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను మల్లన్న ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. మల్లికార్జున కాలనీ ప్రజలపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మల్లేష్,పల్లుట్ల బాలయ్య, బీర్ల గణేష్, మహేందర్, గుడిసె సంజీవ, బీర్ల లక్ష్మణ్, ఒగ్గు శ్రీకాంత్, దయల సంపత్, దండు శ్రీకాంత్, గవ్వల రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కురుమ బస్తిలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం



అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కురుమ బస్తిలో మంగళవారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీ వాసులు బస్తీలో త్రి-ఫేస్ కరెంట్ లేనందువల్ల తరచూ ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ అవడం జరుగుతుందని బస్తీ వాసులు వివరించడంతో కార్పొరేటర్ స్పందించి వెంటనే కురుమ బస్తీలో త్రీ-ఫేస్ కరెంట్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఈఈ పున్న నాయక్,ఏఈ కదిర్ అలీ,శానిటేషన్ జవాన్ రామ్ చందర్, బిజెపి నాయకులు వస్పురి వెంకటేష్, ఎర్ర శ్రీకాంత్,సురేష్, తిరుమలేష్, రాజు, శివ, రాజు, యశ్వంత్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు



అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఇబ్ర హీంపట్నం నియో జకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి వైద్యం కోసం అయ్యే ఖర్చును భరించలేక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలుసుకొని తమ గోడును వినిపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వారి హార్దిక పరిస్థితులను తెలుసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవలసిందిగా సూచించారు. దీంతో రెండు మున్సిపాలిటీల పరిధిలోని 22 మంది లబ్ధిదారులకు 9.27.000( 9 లక్షల 27 వేల రూపాయలు) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా తొర్రూర్ లోని క్యాంప్ ఆఫీస్ లో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాల రంగారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వెంకట్ రెడ్డి, ధన్పాల్ రెడ్డి, మూల కిరణ్, అంతటి ధనరాజ్ రాజు నాయక్, రాజ్యాం నాయక్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ కవి కాళోజి నారాయణ రావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం



పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణ కేంద్రంలో తెలం గాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ తెలంగాణ కవి, రచయిత కాళోజి నారాయణరావు జయంతిని అలాగే తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త దేవనోనిగూడెం వేంకటన్న, తెలంగాణ ఉద్యమ వేదిక అధ్యక్షులు రామన్న మాదిగ, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్‌లు మాట్లాడుతూ కాళోజి అంటేనే తెలంగాణ యాస, భాష, నుడికారాలు అదేవిధంగా కాళోజి చెప్పినట్లు ఒక సిరా చుక్క వేయి మెదళ్ల కదలిక తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యా యాన్ని ప్రజల గొడవే నా గొడవ అనే కవితా సంపుటిని వ్రాసి ప్రాంతేత రుడురుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాక తరిమికొడదాం, ప్రాంతం వాడు దోపిడీ చేస్తే ప్రాంతంలోనే పాతి పెడదాం! అనే నినాదంతో ప్రజ చైతన్య%ళి%, హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మానవతా వాది కాళోజి నారాయణరావు అని కొనియాడారు. అదేవిధంగా ఎంతోమంది ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ సాధించుకోవడం జరిగింది.కానీ తెలంగాణ అమరవీరులు కోరుకున్న సామాజిక తెలంగాణ జరగలేదని కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని విద్యా, ఉద్యోగా, ఉపాధి అవకాశాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 చదరపు గజాల ప్లాట్ అలాగే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఇవ్వలేదని వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మహ్మద్ రఫీ, గోర్ బంజారా అధ్యక్షులు వినోద్ నాయక్, నిరంజన్ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, కొండాయపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షులు రమేష్, బాలకృష్ణ నాయక్, మహమ్మద్ వసీం, కొండాయపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం ఎత్తిన కాళోజి

కలెక్టర్ లింగ్యా నాయక్





వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి): ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మంగళ వారము జిల్లా కలెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ," పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌరు పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుదీర్, ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌కు ఘనంగా సన్మానించిన సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి



బషీరాబాద్ సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి : బషీరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నవాంద్గిలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున ఫీల్డ్ ఆఫీసర్ ఎం నరేందర్ రెడ్డి కోదాడకు బదిలీ కావడం జరిగింది, ఈ సందర్భంలో మంగళవారం రోజు బ్యాంకు కార్యాలయంలో ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమే ఇక్కడ విధులు నిర్వహించినటువంటి నరేందర్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ రెండు సంవత్సరాలు చక్కగా విధులు నిర్వహిం చడం జరిగింది. బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు అందరికీ ఎటువంటి సమస్యలు లేకుండా త్వర త్వరగా పనులు చేయడం జరిగింది వారుఎక్కడికి వెళ్లినా ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిగా ఉద్యోగంలో ప్రమోషన్లతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి జీవితం స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత
- ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు





చేవెళ్ల సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) : ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు 111 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ... ప్రజా కవి కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రమేష్ బాబు కాళోజి నారాయణరావు చిన్ననాటి సంగతులు భాషపై ఉన్న మక్కువ సాహిత్య సృజనతో పాటు సమాజం మేలు కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. డాక్టర్ ఎం ఏ మల్లిక్ కాళోజి నారాయణరావు రచించిన నా గొడవ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసిందని, సామాన్యుడే నా దేవుడు అనే నినాదం ఆయనదని.. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదన్న స్ఫూర్తితో జీవితమంతా తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. కాళోజి జయంతి వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీలో పాల్గొని కాళోజి జీవితంలో నుంచి స్ఫూర్తి పొందిన భావాలను ప్రతిబింబించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

మహేశ్వరం డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్





మహేశ్వరం, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన, తెలుగు శాఖ, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా అధికారికంగా జరుపుకుంటు న్నామన్నారు. కాళోజీ అంటే తెలంగాణలో తెలియని వారుండరని, తెలం గాణలోని ప్రతీ ప్రజా ఉద్యమంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రారంభమైన ఆయన కలం మలి దశ తెలంగాణ ఉద్యమ పోరాటం వరకు నిర్విరామంగా ఆయన పోశించిన పాత్ర కీలకమని,తెలంగాణ యాస, భాష, తెలంగాణ సంస్కృతి గురించి కాళోజీ చెప్పిన మాటలు, రాసిన రాతలు చిరస్మరణీయమనీ, అందుకే కాళన్న పుట్టినరోజును తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్స వంగా ప్రకటించిందనీ, ఆయన పుట్టినరోజున అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, కాళన్నను గౌరవించుకుంటున్నామని వరంగల్‌లో ఉన్న మెడికల్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టి నిత్యం స్మరించుకుంటోం దనీ తెలంగాణ ప్రభుత్వం తెలుగు భాషను,సాహిత్యాన్ని మరింతగా పెంపొందించేందుకు నిధులు మరియు కాళోజి పేరిట అవార్డులను అందిస్తుందని తెలిపారు.

**అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి**
**అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి, ప్రాప్తి**
**అన్యాయాన్ని ఎదిరించినోడు నాకు ఆరాధ్యుడు"**

అంటూ సమాజంలో ఉన్న అన్యాయాన్ని, కష్టాలను, కడగండ్లను, బాధలను, కన్నీటిని నిత్యం ప్రశ్నిస్తూ, ఎదిరిస్తూ తన కలం ద్వారా మాటల తూటాలను పేల్చాడు పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అని జయప్రకాశ్ నారాయణ్ గురించి తనే చెప్పినట్టు " తన జీవితమంతా తెలంగాణ కోసమే పరితపించిన మహా మనీషి కాళోజి అంటూ, తెలంగాణ భాషా అస్తిత్వ పతాక అయిన కాళోజిని తెలంగాణ జాతి, భాష ఉన్నన్నాళ్ళు నిత్యం స్మరించుకుంటామని కాళోజీ " నా గొడవ "ద్వారా చేసిన భాషా,సాంస్కృతిక, సాహిత్య సేవను కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు శాఖా అధ్యక్షులు యం.సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణ భాష గొప్పతనాన్ని చాటుతూ ఉపన్యాసాలు, పాటలు పాడి కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా మార్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, ఎన్ఎస్ఎస్ విభాగ అధికారిణి డాక్టర్ జాహెదబేగం,నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి, డాక్టర్ ఉపేంద్ర డాక్టర్ చెన్నోజి , డాక్టర్ ఫర్ హత్ నాజ్నీన్, డాక్టర్ గోపాల్, కుమార్, రవళిక మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) : రూప్ కాన్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల యాదయ్య కుమారుడు వివేక్ అకాల మరణం పట్ల పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యాదయ్య కుమారుడు వివేక్ గురించి తెలిసిన వెంటనే వారి కుటుంబానికి కలిసి పరామ ర్శించి అలాగే మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారితో పాటుగా పరిగి మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన





బషీరాబాద్ సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి : బషీరాబాద్ మండలం కేంద్రంలో యూరియా కోసం రైతులు ఆందోళన చేయడం జరిగింది ప్రభుత్వం సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్నటువంటి యూరియా సరిపడక మంగళవారం రోజు సుమారు 400 బస్తాల యూరియా ఒక లారీ లోడ్ రావడం రిగింది. 200 బస్తాల యూరియాను నవాంద్గి సొసైటీలో దించు తామని మిగతా 200 బస్తాలు యలల్ మండల్ పంపిస్తామని చెప్పడంతో అక్కడికి వచ్చిన రైతులందరూ మొత్తం400 యూరియా బస్తాలు ఇక్కడనే దించాలని ఆక్కడున్న లారీ ముందుకు వెళ్లకుండా ఆందోళనకు దిగారు. అది తెలుసుకున్న ఎస్ఐ నుమాన్ ఆలీ పోలీస్ సిబ్బందితో వచ్చి అక్కడున్న రైతులకు లారీని వెళ్ళనీయండి అని చెప్పడం జరిగింది. మొత్తం యూరియా బస్తాలు ఇక్కడనే దించాలని ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ రైతులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో ఇంకా యూరియా వస్తుంది కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెడ్డవొద్దని వారికి సర్ది చెప్పడంతో అక్కడి నుంచి రైతులు వెళ్లిపోవడం జరిగింది.

# పేకాటరాయులు అరెస్ట్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) : నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై ముల్కనూర్ ఎస్సై రాజు దాడి చేసి పలువురు అరెస్టు చేసినట్లు అయితే తెలిపారుగట్టు నర్సింగపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది మధ్యాహ్నం సమయ నర్సింగాపూర్ గ్రామ శివారులోకి వెళ్లేసరికి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని అక్కడున్న డబ్బులను 2000 రూపాయలు వారి వద్ద నుండి రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదినం సందర్బంగా రోగులకు పండ్ల పంపిణి



ఘట్ కేసర్, సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి) : ఘట్కేసర్ మున్సిపాలిటీలో గౌరవ మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఈ పలుగుల మాధవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేస్తూ మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతు న్నారని పేదవారికి వైద్య విద్య పరంగా వారి కుటుంబాలలో వెలుగునిస్తు న్నారని ఆయన మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని దేవుడు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్లు. మాజీ చైర్మన్లు. మాజీ కౌన్సిలర్లు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. కో ఆప్షన్ సభ్యులు. మాజీ వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలంగాణ ఉద్యమకారులు. వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కష్టాన్ని తీర్చలేకపోయినా ధైర్యం చెప్పే హృదయం మనకుండాలి

## మనసు తోడైతే ప్రతి బాధితుడి హృదయం నిలబెట్టబడుతుంది.

గొల్లపల్లి, సెప్టెంబర్ 09, ప్రజాజ్యోతి

మనిషి జీవితం అనేది ఒక ప్రవాహంలాంటిది. ఈ ప్రవాహంలో సుఖాలు కష్టాలు రెండూ కలిసే వస్తుంటాయి ఎవరూ శాశ్వతంగా సుఖాలలోనే జీవించలేరు అలాగే ఎవరూ నిరంతరంగా కష్టాలలోనే ఉండలేరు కాలం అనే చక్రం నిరంతరం తిరుగుతూ మనిషిని ఎన్నో పరిస్థితుల్లో పరీక్షిస్తుంది అలాంటి సందర్భాల్లో ఆర్థిక సహాయం అవసరమవుతుంది కానీ అంతకన్నా ముఖ్యమైంది ఒక సానుభూతి చూపు ఒక ధైర్యం ఇచ్చే మాట మనలో చాలా మందికి ఇతరుల కష్టాలను పూర్తిగాతీర్చగల స్తోమత ఉ ఒడకపోవచ్చు డబ్బు లేకపోవచ్చు అవకాశాలు లేకపోవచ్చు పరిష్కార మార్గాలు చూపలేమేమో కానీ చేయగలిగేది ఒకటే ఉంది బాధలో ఉ న్నవారికి నీతో నేను ఉన్నాను అని చెప్పడం ఆ ఒక్క మాట వారి మనసులో నూతన ధైర్యాన్ని నింపుతుంది కష్టాల్లో తోడుగా నిలిచే మనిషి విలువ అపరిమితమైనది డబ్బు లేకపోయినా ధైర్యం చెప్పగలవాడే నిజమైన మానవతావాది సమాజం నిలబెట్టేది కేవలం ఆర్థిక సహాయం కాదు మానసిక బలం కూడా తల్లి తన పిల్లల కన్నీళ్లు తుడవలేకపోయినా వారిని కౌగిలించుకుని ధైర్యం చెబుతుంది గురువు తన శిష్యుడు విఫలమైనా ప్రోత్సహించి మళ్లీ ప్రయత్నించమని చెబుతాడు స్నేహితుడు తన మిత్రునిబాధనుతగ్గించలేకపోయినా తోడుగా నిలబడి మనోధైర్యం ఇస్తాడు ఇవన్నీ డబ్బుతో కొలవలేని విలువైన సహాయాలు మనుషుల మధ్య బంధాలు స్నేహం అనురాగం ఇవన్నీ ఒకరికొకరు ధైర్యం చెప్పే సందర్భాల్లోనే నిజమైనఅర్థాన్నిసంతరించుకుంటాయి ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఒకటి రెండు సానుభూతి మాటలు ఆయన మనసులోని చీకట్లను తొలగించి వెలుగు నింపుతాయి ఆ ధైర్యం వలన ఆయన మళ్లీ లేచి నిలబడతాడు ఎన్నోసార్లు ఒక మంచి మాటే జీవితం మొత్తం మారుస్తుంది సంపన్నుల సహాయం గొప్పదే కానీ సాధారణ వ్యక్తి ఇచ్చే మనసు బలం కూడా అంతే గొప్పది మానవత్వం అంటే కేవలం ధనం పంచడం



కాదు హృదయం నుండి వెలువడే ప్రేమసానుభూతి ధైర్యం పంచడమే ధైర్యంగా ఉండుఈ దశ కూడా గడిచిపోతుంది అని చెప్పగలిగితే అదే నిజమైన సహాయంజీవితంలో కష్టాలు తప్పనిసరిగా వస్తాయి వాటిని ఎదుర్కొనే శక్తి మనలోనే ఉంటుంది కానీ ఆ శక్తిని వెలికితీసే ప్రేరణ మన చుట్టూ ఉన్నవారి ధైర్యపూరిత మాటల ద్వారానే వస్తుంది అందుకే మనందరం ఎంతటి స్థాయిలో ఉన్నా సరే సానుభూతి చూపడం మర్చిపోకూడదు మన దగ్గర డబ్బు లేకపోయినా మన మాటలతో ఆశను నింపగలగాలిమనకు స్తోమత లేకపోయినా మనసు ఉంటే మన మాటలతోనే ఇతరుల జీవితాలను నిలబెట్టగలము నిజమైన మానవత్వం అంటే భౌతిక సహాయం కాదుకష్టాల్లో ఉన్నవారిని అర్థం చేసుకుని వారికి ధైర్యం చెప్పడం ఒకరి హృదయంలో ధైర్యం నింపగలిగితే అదే వారికి జీవన ప్రేరణగా మారుతుంది సమాజం ధైర్యాన్ని పంచే హృదయాల ద్వారా ముందుకు సాగుతుంది

అనంతుల భూమయ్య
సామాజిక విశ్లేషకుడు, స్ఫూర్తిదాయక రచయిత

# జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 9,ప్రజాజ్యోతి

తేదీ:2025 సెప్టెంబర్ 13 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉ న్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి



సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# 8వ రోజుకు చేరిన అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి





జగిత్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో ప్రముఖ పౌరానికులు మంచిర్యాల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ చే శ్రీమత్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం అట్టహాసంగా నిర్వహిస్తున్నారు.18 పురాణాలను 18 రోజులపాటు రోజుకు ఒక పురాణం చొప్పున 18 రోజులపాటు చెప్ప నున్నట్లు ఆచార్యులు బుర్ర భాస్కర్ శర్మ తెలిపారు. నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ, ఈ ముగ్గురితోపాటు, ఇంకా కొందరు మహిళలు తోడై శ్రీమద్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం నడిపిస్తున్నారు.బుర్ర భాస్కర శర్మ పురాణాలను చెబుతూ ఉంటే, శ్రోతలు రోజుకు 8 గంటల పాటు మంత్ర ముగ్దులై పురాణాన్ని వినడం కనిపిస్తుంది. మాతలు భక్తులచే గీత భవన్ హాలు కిక్కిరిసిపోయింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని,నార్ల రజిని,పాత రాద,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు

# తెలంగాణ కోసం జీవితం అంకితం చేసిన కాళోజి



చొప్పదండి, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):

చొప్పదండి తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజామనిషి అని పేర్కొన్నారు. తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, ఆర్.ఐ లు త్రిపాల్ ,రషీద్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ నాయకుడిని లక్ష్యంగా చేసిందా అధిష్టానం? కాంగ్రెస్‌లో వివక్షపై ఉత్కంఠ

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్09 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసు కుంటున్న పరిణామాలు, పార్టీ అంతర్గతంగా అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. బీసీ వర్గానికి చెందిన నాయకుడు, కరీంనగర్ ఇన్చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్ వ్యక్తం చేసిన ఆవేదనను పార్టీ తగినట్లుగా చూడకుండా, కేవలం ఆయన బీసీ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సస్పెండ్ చేయడం వివాదాస్పదంగా మారింది.

సస్పెండ్ చర్యకు వ్యతిరేకంగా బీసీ వర్గంలో ఆగ్రహం

పురుమళ్ళ శ్రీనివాస్ ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ఎదిగిన నాయకుడు. వార్డు మెంబర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఉపసర్పంచ్, సర్పంచ్‌గా మూడు సార్లు పనిచేసి, జడ్పిటిసిగా సేవలందించారు. ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనపై చేపట్టిన క్రమశిక్షణ చర్యలు, బీసీ వర్గానికి తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి.

ఆయన వ్యక్తం చేసిన సమస్యలు – గ్రామ స్థాయిలో పనిచేసిన నాయకుడిగా బీసీ వర్గానికి ఎదురవుతున్న అసమానతలను, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని, పార్టీ అంతర్గతంగా ఉన్న విభేదాలను వెలుగులోకి తేవడమే తప్ప, పార్టీలో శాంతిని భంగం చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.

ఇతర నాయకులపై చర్యలేమీ?

అయితే, మరోవైపు వెలిచాల రాజేంద్ర రావు వంటి అగ్రకులానికి చెందిన నాయకుడు, జిల్లా అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బొమ్మ మహేష్ ఫోటోలతో ఎటువంటి ప్రోటోకాల్ పాటించకుండా, కరీంనగర్ వ్యాప్తంగా అనేక బ్యానర్లు ఏర్పాటు



చేసినా, పార్టీ నుంచి ఎటువంటి శిక్షాత్మక చర్యలు తీసుకోలేదు.

ఇలాంటి వైఖరిపై పార్టీ అంతర్గతంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇస్తూనే, మరోవైపు అగ్రకుల నాయకులకు ప్రత్యేకంగా మద్దతు ఇచ్చి, బీసీ నాయకత్వాన్ని ఉపేక్షించడం రాజకీయంగా సరైనదేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

అధిష్టానం స్పందించకపోవడంపై సందేహాలు

సస్పెండ్ చేసిన నాటి నుంచి ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచినా, అధిష్టానం ఈ విషయంపై చొరవ చూపకపోవడం పార్టీపై అనుమానాలు పెంచుతోంది. ఈ విషయం పార్టీ నాయకత్వానికి చేరిందా? లేక మధ్యలో ఉన్న నాయకుల ప్రభావంతో ఇదే పరిస్థితి కొనసాగు తోందా? అనే ప్రశ్నలు అడిగే వారున్నారు.

పార్టీని ప్రజలకు దగ్గర చేయాల్సిన సమయంలో, ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిని అసంతృప్తికి గురిచేయడం ద్వారా పార్టీకి దీర్ఘకాలిక నష్టం కలిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.

సామాజిక సమతుల్యతపై ప్రభావం

ఈ సంఘటనను కేవలం వ్యక్తిగత వివాదంగా కాకుండా, సామాజిక సమతుల్యతకు సంబంధించిన సంకేతంగా కూడా చూడవచ్చు. బీసీ వర్గానికి చెందిన నాయకులను ఎదగనివ్వ కుండా అడ్డుకునే ప్రయత్నంగా, ఇది వ్యతిరేకంగా వ్యాపిస్తే, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉంది. ప్రజల మధ్య అసంతృప్తిని పెంచే అవకాశం ఉన్నందున, సమగ్రంగా విచారణ జరిపి, సరైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన సంస్థాన్ బండలింగపూర్ కరాటే విద్యార్థులు

మెట్ పల్లి, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి ప్రతినిధి :

రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో బండలింగపూర్ కు చెందిన 18 మంది కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 10 బంగారు పథకాలు, 4 వెండి




పథకాలు, 4 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా నవీన్ మాస్టర్ కరాటే అసోసియేషన్ కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు.అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రాజమల్లు మాస్టర్,ఆర్గనైజర్ శ్రీనివాస్ గార్ల చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ కృష్ణ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, విశ్వ తేజ కరాటే విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ప్రారంభించిన కలెక్టర్

## ర్మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 9: ( ప్రజా జ్యోతి)

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు , విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో



ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

చొప్పదండి, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో మంగళవారం ప్రముఖ



కవి కాలోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ జి కాళహస్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నారాయణ రావు ప్రముఖ సంఘసంస్కర్తయని, తెలంగాణ వైతాళికుడు అని కొనియాడారు. కాగా కరీంనగర్ లో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ యోగ పోటీలలో సైనిక్ స్కూల్ విద్యార్థి జీ.మాన్వితరామ్ పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్-09: (ప్రజా జ్యోతి )

పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు.కాళోజీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ షెడ్యూల్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఒక్కో కేంద్ర ద్వారా దాదాపు 12 లీటరు పాలు వస్తాయని , రోజుకు ఒక్కో గేదే పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు.గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు 2000 వరకు సంపాదించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకుని రావడం జరిగిందని అన్నారు. గేదెల కోసం అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు సూచన తప్పకుండా పాటించాలని , నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులను ఆదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మెటిక్ చార్జిలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు.యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని , ఇంటి పెద్ద లాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు.బోయిన్పల్లి మండలంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు. ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశు వైద్యశాల ఉపకేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం( కలెక్టరేట్) సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి

ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు , ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల



పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరెంటెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఐ పార్టీ ఎస్ శ్రీనివాస్, సిపిఐఎం ఎస్కే సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కాళోజి

ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:

తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి కాళోజి నారాయణరావు అని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. మంగళవారం స్థానిక జగదాంబ



సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి దిండిగల రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో తన పుట్టుక నుంచి మరణం దాకా జీవితమంతా తెలంగాణ శ్వాసగా జీవించిన తన భాషా సాహిత్యంతో ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు మహాకవి కాళోజి నారాయణ రావు అని పేర్కొన్నారు. కాళోజి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబి, అజ్మీరా భావ్ సింగ్ నాయక్, నారపాక వసంత్, రాచపల్లి శ్రీనివాస్, సర్దార్ పాషా,
జబ్బార్, లలిత్ పాసి,
నారపాక యాకయ్య,
పాలడుగు రాజశేఖర్,
గడ్డి శ్రీను, పరకపల్లి రవి,
బజారు సత్యనారాయణ, ముడిగండ్ల ఉపేందర్, రామ్ లాల్ పాసి, మందుల చిన్నారి, మునుగంటి శివ, ఇమ్రాన్, అజయ్ కుమార్, శ్రీకాంత్, కిషన్ పాసి, తుంగపల్లి మహేష్, ఈదుల ముత్తయ్య, గోపాలపురం మహేష్, సత్తార్, మదర్ బి, శీలం రామ, గోనే ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పరివర్తన కోసం

-ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం

- ఎంపీడీవో సునీల్ కుమార్

పినపాక, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):

గిరిజన పరివర్తన కోసం వ్యక్తులు మరియు సంస్థలకు సాధికారత కల్పించడం ఆది కర్మయోగి అభియాన్ ప్రతిస్పందనాత్మక పాలన కార్యక్రమం లక్ష్యమని బీఎమ్టి మాధవరావు తెలిపారు. మంగళవారం పినపాక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో, నోడల్ ఆఫీసర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో
గ్రామ స్థాయి శిక్షణ అధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తు



న్నట్టు తెలిపారు. ఈ ప్రోగ్రాం కొరకు అల్లంపల్లి(భూపాలపట్నం) పొట్లపల్లి,సింగిరెడ్డి పల్లి,గడ్డం పల్లి పంచాయతీలు ఎంపిక అయ్యినట్టు తెలిపారు.ఈ కార్యక్రమం ను ఐటిడిఏ ఏవో రాంబాబు సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో హనుమంతు, రాంబాబు,సీసీ సాంబ శివ రావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ఆశా స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే రాగమయి

చదువుకునే ప్రతి బిడ్డకు అండగా ఉంటాను ఎమ్మెల్యే రాగమయి

240 జతల యూనిఫామ్, నోట్ బుక్స్ విద్యార్థులకు అందజేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్09(ప్రజా జ్యోతి)

ఆశా స్వచ్ఛంద సంస్థ అంటే తెలియని వ్యక్తులు ఉండరని, మట్టా దయానంద్ కుటుంబం అంటేనే సేవా కార్యక్రమాలకు నిలయం అని, గత కొన్ని సంవత్సరాలుగా మట్టా కుటుంబంలోనే సేవలతో





మొదలై నేటికీ , ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సేవలు అంటేనే వారు ముందుండి నడిపించే మహనీయులని,శాసన సభ్యురాలు అయినా కూడా, ఇంకా సేవలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప,ఆగలేదు అనటానికి అతిశయోక్తిగా, నిరూపించుకుంటున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. చరిత్రలో గుర్తుంచుకునే విధంగా నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా, ఎంతోమంది విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకునేందుకు ప్రోత్సహిస్తూ, స్థిరపడే అంతవరకు వారి ఫీజులు చెల్లిస్తూ,ఎంతో మందిని చదివించిన ఘనత ఆ కుటుంబానికే దక్కుతుంది అనటానికి ఏమాత్రం వెనుక అడుగు వేసే పని లేకుండా పరిపాలన సాగిస్తూ సేవలను అందిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో 240 మంది విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్, 6 నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ చదువుకుంటేనే భవిష్యత్తు మారుతుందని, చదువుకునే విద్యార్థులు అంటేనే మా కుటుంబానికి ఇష్టం అని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు 2022 సంవత్సరం నుండి ఇప్పటివరకు రూ..3 లక్షల రూపాయల నగదును కళాశాలకు అందజేశామని, దానిపై వచ్చే వడ్డీతో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకంగా,నగదును అందజేయడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో తరగతులు సరిపోవటం లేదని ప్రిన్సిపల్ వారి దృష్టికి తీసుకుపోగా రూ... 65 లక్షల రూపాయల మంజూరు తో 4 గదులు నిర్మాణం జరుగుతుందని, ఇండోర్ స్టేడియం కోసం కోటి రూపాయలు మంజూరు చేయించి పిల్లలకు ఆహ్లాదంగా ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఆశ స్వచ్ఛంద సంస్థ నుంచి ఎంతోమంది విద్యార్థులు జీవితాల్లో స్థిరపడ్డారని, చదువు కోసం వారి పడే శ్రమకు అండగా మా కుటుంబ ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని,ఒక గోల్ పెట్టుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థితిలో ఉంటే ఆ కళాశాలకు, తల్లిదండ్రులకు,సమాజానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. చెడుకు దూరంగా ఉంటూ, మంచిని గ్రహిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,ప్రతి చదువుకునే బిడ్డకు మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని ఏ అవసరం ఉన్న మా ఇంటి గుమ్మాలు తెరిచే ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తామని అన్నారు. కాళోజి నారాయణ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

కాళోజి కి పలువురి ఘన నివాళులు

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని కీర్తించిన ప్రముఖులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం ఖమ్మంలో మహాకవి కాలోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్, బిజెపి,సహా ఇతర పార్టీలకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని అన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తు న్నాయని గుర్తుచేశారు.స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు.సాదాసీదా జీవనం గడిపి,తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని అన్నారు.నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ



జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని వారు గుర్తు చేశారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు,ఖమ్మం నగర కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు
బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు బత్తుల వసంత,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, వద్దిరాజు యువసేన నాయకులు సుంకర చిరంజీవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రామనాథం, పి శరత్, వసంత లక్ష్మి, కే పద్మ, చీర్ల కోటేశ్వరరావు, గొట్టం శ్రీనివాస రావు, బిజెపి ఖమ్మం టౌన్ నాయకులు దాసరి మధు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, చల్లా గాంధీ, ప్రవీణ్, వైకే బాబు, అశోక్, టీ యూ డబ్ల్యూ జె (టీ జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య,వీడియో జర్నలిస్ట్ జానపాటి ఈశ్వర ప్రసాద్, రిపోర్టర్ పిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు నాణ్యత గల భోజనం అందించాలి.

- మధ్యాహ్న భోజన కార్మికుల కు మెనూ చార్జీలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు సైకిళ్లు అందజేయాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు



కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠ శాల ను స ంద ర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు ను పాఠ శాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో పలు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న రాష్ట్రంలో కీలకమైన శాఖ విద్యాశాఖకు నేటికీ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు అధికమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికిఒదిలేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట బిల్లింగులు, గ్యాస్ సిలిండర్లను, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాము శ్రీకాంత్ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

చర్ల, సెప్టెంబర్ 09:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండలంలో రైతులు యూరియా లేక ఇబ్బందులకు గురవుతున్నారు అని తక్షణమే రైతులకు సరిపడ యూరియా రాష్ట్రప్రభుత్వం సరఫరా చేయాలి అని అదేవిధంగా రెండో ప్రధాన సమస్య మండలంలోని ప్రధాన రహదారులు అని భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వలన రోడ్లు మొత్తం పాడై పోయినందువలన వెంటనే మరమ్మతులు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సమస్యలపై బుధవారం



ఉదయం 9 గంటల నుండి మండల కేంద్రంలో ఉన్న రైతుల పక్షాన ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్ని ఈ కార్యక్రమంని విజయవంతం చేయాలని కోరారు.

## నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి.

- పూర్తి స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- సీ పీ యమ్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జున రావు

కల్లూరు సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి

ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్నాయి.దానికి అనుగుణంగా ఇప్పుడు వున్న పాత హాస్పిటల్ లో సరైన వసతులు లేక ప్రజలు,



రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో బెడ్ పై ఇద్దరు ముగ్గురు రోగులు ఉన్నారు,సరైన వైద్య సదుపాయాలు పూర్తి స్థాయిలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.అలాగే ఆసుపత్రి భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.కావున నూతన ఆసుపత్రి భవనాన్ని వెంటనే ప్రారంభించి పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించాలని,అన్నిరకాల వైద్య సిబ్బందిని నియమించాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈకార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణారావు,మండల కమిటీ సభ్యుడు బట్టు నరసింహారావు, నాయకులు నాయుడు రవి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అధిపతులకు హెచ్ఐవి ఎయిడ్స్ పేషంట్లపై అవగాహన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశం మందిరము నందు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో



పనిచేస్తున్న వివిధ విభాగాల అధిపతులకు హెచ్ఐవి ఎయిడ్స్ పేషెంట్ల పై వివక్ష చూపకూడదని అందరిలాగే ట్రీట్మెంట్ అందించాలని హెచ్ఐవి రోగులకు ఉన్న హక్కుల గురించి మరియు హెచ్ఐవి ఆక్ట్ 2017 గురించి రవికుమార్ హెచ్ఈఓ మరియు డాక్టర్ పి. వెంకట రమణ, జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ అండ్ లేపరసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నరేందర్ అడిషనల్ డీఎంఈ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్, హెచ్ ఓ డి ఆర్థోపేడిక్, డాక్టర్ బి. ఎల్ కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్ సభ్యులు డి సత్య కుమార్, డీపీఎం , మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి జయంతి వేడుకలు

ఇల్లందు, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ, మండల పార్టీ కార్యాలయంలో కాళోజి నారాయణ రావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా కవిగా, ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజీ అని, పలు భాషల్లో రచనలు చేసి ప్రజల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ వాడుక భాషలో రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చి తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి కాళోజీ నారాయణ రావు సేవలను గౌరవిస్తూ ఆనాటి తెలంగాణ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. కాళోజీ అవార్డును నెలకొల్పి వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు పేరు పెట్టడమే కాకుండా, హన్మకొండలో కాళోజీ



కళాక్షేత్రం నిర్మాణాన్ని ఆనాటి గులాబీ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, లకావత్ దేవిలాల్ నాయక్, ఖమ్మంపాటి రేణుక, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, దాస్యం ప్రమోద్ కుమార్, దేరంగుల పోశం, వల్లాల మంగమ్మ, ఘాజీ, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, చాంద్ పాషా, వార రమేష్, ఇంతియాజ్, మూడ్ హనుమాన్ నాయక్, పుందూరి లక్ష్మీనారాయణ, బానోత్ రమేష్, వల్లాల నరసయ్య, బోడ లక్ష్మణ్, బానోతు మోతీలాల్, గుగులోతు రమేష్, పాబోలు మణి కిరణ్, కావేటి రమేష్, బొడ్డుపల్లి సతీష్, సామల రవితేజ, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, బజారు సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఆహార ధాన్యాల సేకరణ సంస్కరణలపై హైదరాబాద్‌లో జరిగిన ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి): ఆహార ధాన్యాల సేకరణ వ్యవస్థలో సామర్థ్యం, పారదర్శకత, డిజిటల్ ఏకీకరణను పెంపొందించే దిశగా కొనసాగుతున్న జాతీయ కార్యక్రమంలో భాగంగా.. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం (డీఎఫ్‌పీడీ) తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కలిపి ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను ఈ రోజు (సెప్టెంబర్ 9) హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ వర్క్‌షాపును ఆహార, ప్రజా పంపిణీ విభాగం కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల ముఖ్య కార్యదర్శి, డీఎఫ్‌పీడీ సంయుక్త కార్యదర్శి, కర్ణాటక ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, తూనికలు, కొలతల విభాగ కార్యదర్శి, ఎఫ్‌సీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (దక్షిణ) తో పాటుగా డీఎఫ్‌పీడీ, భారత ఆహార సంస్థ, తెలంగాణ, కర్ణాటక పౌర సరఫరాల కార్పొరేషన్లకు చెందిన ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ వ్యవస్థలో అధిక సామర్థ్యం, పారదర్శకత సాధించడానికి వివిధ విభాగాలు, సంబంధిత అధికారుల మధ్య సహకారాన్ని మెరుగుపరిచేందుకు ఈ పోర్టళ్లను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ




వర్క్‌షాపు లక్ష్యమని డీఎఫ్‌పీడీ కార్యదర్శి తెలియజేశారు. ప్రధానంగా... లోటు ఉన్న జిల్లాల్లో నిల్వ, మిల్లింగ్ సామర్థ్యాలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. సమగ్రమైన క్షేత్ర స్థాయి తనిఖీల ఆధారంగా సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు అనర్హులైన కార్డుదారులను తొలగించి, అవసరమైతే అర్హత కలిగిన కొత్త లబ్ధిదారులను చేర్చాలని రాష్ట్రం అభ్యర్థించింది. రాష్ట్రంలో చేపడుతున్న సేకరణ కార్యకలాపాలు, వినియోగదారులకు నాణ్యమైన బియ్యం రకాలను సరఫరా చేయడం, వ్యవస్థలో అక్రమాలను నిరోధించడం గురించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. అలాగే.. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యాల మధ్య సమన్వయం ఉండేలా రాష్ట్రం నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆహార ధాన్యాల సేకరణకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాల వారీగా వర్క్‌షాపుల్ని నిర్వహిస్తున్న భారత ప్రభుత్వానికి తెలంగాణ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల విభాగం ముఖ్య కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. సేకరణ ప్రక్రియను మెరుగుపరచడానికి, సేకరిస్తున్న ధాన్యం నాణ్యతను మెరుగుపరచడానికి పౌరసరఫరాల కార్పొరేషన్ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఆయన వివరించారు. అలాగే, తెలంగాణలో ఉత్పత్తి అయిన నాణ్యమైన బియ్యానికి దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా.. విదేశాల నుంచి డిమాండు ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (టీజీఎస్సీఎస్సీఎల్), తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), కర్ణాటక ఆహార, పౌర సరఫరాల కార్పొరేషన్ (కేఎఫ్‌సీఎస్‌సీ) తదితర సేకరణ సంస్థల్లో రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో పనిచేస్తున్న 200 మంది అధికారులు పాల్గొన్నారు. సామర్థ్య నిర్మాణం, విజ్ఞాన వినిమయం, సేకరణ విధానాలు, డిజిటల్ సంస్కరణలపై అవగాహన పెంపొందించడంపై ఈ వర్క్‌షాపు దృష్టి సారించింది. ఆహార ధాన్యాల సేకరణలో 18 ప్రధాన రాష్ట్రాలకు సేకరణ సంస్కరణలపై ఆహారం, ప్రజా పంపిణీ విభాగం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వర్క్‌షాపుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన పెంపొందించడం, కీలకమైన విధానాల అమలును మెరుగుపరచడంతో సహా ప్రొక్యూర్మెంట్ సెంటర్స్ సెల్ఫ్ అసెస్మెంట్ పోర్టల్ (పీసీఎస్ఏపీ), మిల్లింగ్ చేయని ధాన్యానికి జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ (జేపీవీ), సెంట్రల్ ఫుడ్ గ్రెయిన్స్ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ (సీఎఫ్‌పీపీ), సెంట్రల్ ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజి పోర్టల్ (సీఎఫ్ఎస్‌పీ), సేకరణ, నిల్వ విధానాలకు రూట్ ఆప్టిమైజేషన్, స్కాన్ మాడ్యూల్ వంటి డిజిటల్ వేదికలను స్వీకరించేలా చేయడమే దీని లక్ష్యం. మొదటి వర్క్ షాపును 07.08.2025న తమిళనాడులోని చెన్నైలో, రెండో వర్క్‌షాపును 13.08.2025 ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో నిర్వహించారు. పంజాబ్ కోసం ఛండీగఢ్‌లో 18.08.2025న మూడో వర్క్‌షాపును, అదే నగరంలో 19.08.2025న హర్యానా, జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు నాలుగో వర్కుషాపును నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు లక్నోలో 22.08.2025న అయిదో వర్క్‌షాపును, మధ్యప్రదేశ్‌లోని భోపాల్లో ఆరో వర్క్‌షాపును నిర్వహించారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం

**దేవిశెట్టి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు**

హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి): తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి గారి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్, గణేష్ నగర్ లోని వారి స్వగృహం లో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29 న పరమపదించారని, అలాగే జనవరి 17 న తమ మాతృ



మూర్తి దేవిశెట్టి రాజమణి గారు పరమ పదించారని తెలిపారు. ఈ విధంగా ఒకే ఏడాది లో తల్లి దండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబం లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, వారి మరణం తమకు తీరని లోటని, వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, నవీన్ కుమార్, తోట అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళి గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు- అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యుయేషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇ౹ూ పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ-జీపీఎస్సీ తనకు నోటీసులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్ష్యాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1



బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది.̆నపై పెట్టిన ఫార్ములా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా- ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు- ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా



ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు-కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు- ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో లో 10 మంది ఎమ్మెల్యేలు చేరారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారని, 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోవడానికి మొహమాటం ఎందుకు? అని కెటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థ వాళ్లదని ఎద్దేవా చేశారు. పిసిసి అధ్యక్షుడి స్టేట్ మెంట్ ను తాము సుప్రీంకోర్టు ముందుంచుతామని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు తీసుకోవాల్సిందేనని సూచించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని సిగ్గులేకుండా పార్టీ మారలేదని చెప్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారకుంటే బిఆర్ఎస్ఎల్పికి ఎందుకు రావట్లేదు? అని కెటిఆర్ ప్రశ్నించారు.



## నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు. భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి



పృధ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది.

దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు. మరోవైపు ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు- అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు- అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝులనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే



మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## ఎసిబికి చిక్కిన మహిళా టౌన్ ప్లానింగ్ అధికారి

మొదటిపేజీ తరువాయి..

రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు- తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ. 4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందస్తు సమాచారంతో అక్కడే మాటు-వేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, మణిహారికను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు-చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు-చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

## భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనేటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు-పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా ఆల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967